PROPHET OF ISLAM (S)

# ఇస్లాం ప్రవక్త

(సల్లల్లాహు అలైహి వ సల్లం)

జీవితం, సందేశంపై ముస్లిమేతర మేధావుల, పరిశోధకుల వ్యాసాలు



మౌలానా వహీదుద్దీన్ ఖాన్

# Explore our Digital Resources










**Goodword Quran App**
Download the free app and access the complete text and audio of the Quran in numerous languages


**Ebooks**
Inspire yourself with a range of free ebooks on peace and spirituality

**Audiobooks**
A range of free audiobooks to keep you inspired and motivated

# Books on Peace and Spirituality




**The Seeker's Guide**
Questions on God, Islam, peace, spirituality and wisdom.

**Discovering God**
Discover God and His attributes by reflecting on nature, universe and life's events.

**Leading A Spiritual Life**
The art of spirituality is to extract food for the soul from life's different circumstances.

بسم الله الرحمن الرحيم

# ఇస్లాం ప్రవక్త

(సల్లల్లాహు అలైహి వ సల్లం)

**జీవితం, సందేశంపై ముస్లిమేతర మేధావుల, పరిశోధకుల వ్యాసాలు**


*సంకలనం*

**మౌలానా వహీదుద్దీన్ ఖాన్**

*అనువాదం*

**ముహమ్మద్ అజీజుర్రహ్మాన్**


**Presented to**

..........................................................

..........................................................

**From**..................................................

**Date**..................................................


ఇస్లామీ కేంద్రం ప్రచురణలు

మక్తబా అర్రిసాల, న్యూఢిల్లీ

***PROPHET OF ISLAM (S)***
**By Maulana Wahududdin Khan**

Telugu Translation by
**Muhammad Azeez-ur-Rahman**

No prior permission is required from the
publisher for translation of this book and
publication of its translation into any language

Price : Rs.
**First published 2012**
**Second published 2013**

**Goodword Books**
1, Nizamuddin Wst Market
New Delhi - 110 013
email : info@goodwordbooks.com
printed in india

Published by :
**Goodword Books**
Hyder Manzil, G. Floor,
H.No. 12-2-717/1/31/8,
Sapthagiri Colony,
Pillar No. 84, Mehadipatnam,
Hyderabad - 500028
Ph : +91-7032641415, 9246294664
E-mail : hyd.goodword@gmail.com

**Contact : 9394003049, 9573522690**

see our complete catalogue at
Wed : www.goodwordbooks.com

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. పీఠిక | ...... | 04 |
| 2. మహాప్రవక్త ముహమ్మద్ (స) | ...... | 07 |
| 3. ప్రవక్త (స)గారి ప్రత్యేకలు | ...... | 29 |
| 4. ప్రవక్త (స)గారి ప్రవచనాలు | ...... | 32 |
| 5. ఇస్లాం ప్రవక్త | ...... | 35 |
| 6. అందరికన్నా గొప్పవారాయన | ...... | 63 |

అపార కరుణామయుడు పరమ కృపాశీలుడు అల్లాహ్ పేరుతో

# పీఠిక

అమెరికా నుండి ''ది హండ్రెడ్'' అనే పుస్తకం ఒకటి ప్రచురించబడింది. ఆ పుస్తకంలో, మానవ సంస్కృతిపై విశేష ప్రభావం చూపిన వందమంది ప్రముఖుల ప్రస్తావన ఉంది. పుస్తక రచయిత మతపరంగా క్రైస్తవుడు. విద్యా విషయకంగా శాస్త్రవేత్త. అయితే అతను తన జాబితాలో ప్రథమ స్థానం ఏసుక్రీస్తు (ఈసా - అలైహిస్సలాం) కు గాని, న్యూటన్‌కు గాని కేటాయించలేదు. అతని దృష్టిలో అసమాన కార్యాల మూలంగా మొట్టమొదటి స్థానం ఇవ్వదగ్గ వ్యక్తిత్వం ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం)దే. మానవ చరిత్రపై ఆయన (స) చూపినంతటి ప్రభావాన్ని మరే వ్యక్తీ - అతను మతావలంబీకుడయినా, మత రహితుడయినా - చూపలేదని రచయిత అభిప్రాయపడ్డారు. ఆయన (స) చేసిన అద్భుతాలను అంగీకరిస్తూ ఆ రచయిత ఇలా అంటాడు :

**He was the only man in History**
**Who was supremely successful**
**on both the religious and secular levels**

Dr. Michael H.Hart, “The 100”, New York 1978

మత ప్రతిపాదికగా గాని, ప్రాపంచికంగా గాని చరిత్రలో ఆఖరి వరకూ విజేతగా నిలిచిన ఏకైక వ్యక్తి ఆయన. థామస్ కార్లయిల్ (ఆంగ్లేయుడు) ఇస్లాం ప్రవక్తను ప్రవక్తల నాయకునిగా ఖరారు చేశాడు. మైకేల్ హార్ట్ (అమెరికన్) అయితే ఆయన్ని యావత్తు ప్రపంచ చరిత్రలోనే మహా మనిషిగా పేర్కొన్నాడు. ఇస్లాం ప్రవక్త ఘనతెంత స్పష్టమయిందంటే అది కేవలం ఆయన అనుయాయుల “విశ్వాస” స్థాయికి మాత్రమే

పరిమితం కాదు – అదొక చారిత్రక సంఘటన. చరిత్రను ఎరిగిన ప్రతి మనిషీ దీన్నొక యదార్థ సంఘటనగా ఒప్పుకుని తీర్తాడు.

ఎవరయినా పైకి దృష్టిని సారిస్తే అతనికి అన్ని వైపులా ఆకాశమే ఉన్నట్లు కానవస్తుంది. అలాగే మానవ జీవితంలో ఏ వైపు చూసినా, ఏ కోణాన్ని శోధించినా ఇస్లాం ప్రవక్త వేసిన ప్రభావాలు స్పష్టంగా గోచరిస్తాయి. నేడు ఏ ఉన్నత విలువలకు, శ్రేయోసాఫల్యాలకు ప్రాధాన్యం ఇవ్వబడుతోందో అవన్నీ ఆయన (స) తెచ్చిన విప్లవం యొక్క ప్రత్యక్ష పరోక్ష ఫలితాలే. మత సంస్థల్లో వ్యక్తిపూజ బదులు దైవపూజను నెలకొల్పిన దెవరు? విశ్వాసాలకు అనుమానాలు,మూఢత్వాల స్థానే సత్య ప్రాతిపదికను కల్పించిందెవరు? శాస్త్రీయ రంగంలో ప్రకృతి పూజకు బదులు ప్రకృతిని జయించే పాఠం నేర్పిందెవరు? రాజకీయాలలో అనువంశిక రాజరికాల బదులు ప్రజాపరిపాలనా విధానానికి మార్గం చూపిందెవరు? విజ్ఞాన జగత్తులో ఊహలకు బదులు వాస్తవిక దృష్టి అనే ఒరవడిని ప్రసాదించిం దెవరు? సామాజిక వ్యవస్థ కొరకు అన్యాయం బదులు న్యాయం ప్రాతిపదికను సమకూర్చి పెట్టిందెవరు? ఇవన్నీ మానవుడికి ఇస్లాం ప్రవక్త ద్వారానే లభించాయని సమాధానం వస్తుంది.

అల్లాహ్ తన ప్రవక్తను చరిత్ర యొక్క మహా పురుషునిగా చేసి మానవ జాతికి మహోపకారం చేశాడు. ఈ విధంగా మనుజ జాతికి తెలిసిన చరిత్రలో ఒక ఎత్తయిన మీనారు ప్రతిష్ఠించబడింది. మానవుడు ఏ వైపు నుంచి చూసినా కానవచ్చేలా, మానవత తన మార్గదర్శకుని అన్వేషణలో ఎప్పుడు బయలుదేరినా వారి దృష్టి అందరికన్నా ముందు ఆయనపై పడేలా, సత్యాన్వేషణ కోసం వారెన్నడు ఉపక్రమించినా ఉన్నతమయిన ఆయన ఉనికి మొట్టమొదట తారసపడేలా ఆయనకు స్థానం కల్పించబడింది. ఆయన యావత్తు మానవాళికి గొప్ప మార్గదర్శకులు. అందుకే కళ్ళున్నవాడు ఎప్పుడు కళ్ళెత్తినా ఆయన్ని చూడకుండా ఉండలేనంత ఉన్నత స్థానంపై ఆయన్ని నిలబెట్టడం జరిగింది.

**– వహీదుద్దీన్ ఖాన్**

# మహా ప్రవక్త ముహమ్మద్ (సఅసం)

## 1

మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) ప్రభవనానికి పూర్వం అరేబియాలో అనేక సామాజిక, నైతిక, మతపరమయిన చెడుగులు వ్యాపించి ఉండేవి. మానవ జీవితం ఆట వస్తువు మాదిరిగానే అవాస్తవికమైందని ఆ ప్రజలు తలపోసేవారు. మాట మాత్రానికే ఎదుటి వారి ప్రాణాన్ని బలిగొనడం వారి దృష్టిలో వినోద ప్రదర్శన లాంటిది. స్త్రీలను అల్ప దృష్టితో చూసేవారు. ఒక్కో మగాడు ఎనిమిదేసి, పదేసి, అంతకంటే ఎక్కువమంది ఆడవాళ్ళనే మనువాడేవాడు. ఆడ పిల్లలు పుడితే నామోషీ అనుకునేవారు. ఆడ పిల్లలను సజీవంగా పూడ్చిపెట్టేసే వారు. బానిస వ్యాపారం ఆనాడు సర్వసాధారణం. మద్యపానం వారికెంత ప్రీతికరం అంటే వారి ఇళ్ళు షరాబు కడవలతో నిండి ఉండేవి. ప్రజలు తప్పతాగి నీతి బాహ్యమయిన పనులెన్నో నిర్విఘ్నంగా చేసేవారు. దొమ్మీలు దోపిడీలు ముమ్మరంగా జరిగేవి. విగ్రహారాధన ఎంత ఎక్కువగా ఉండేదంటే ఒక్కో కుటుంబంలో వేర్వేరు విగ్రహాలుండేవి.

అరబ్బుల్లో ప్రబలిన ఈ నికృష్ట స్థితిని మౌలానా హాలిగారు తన ప్రఖ్యాతగేయం “ముస్దస్ హాలి”లో స్పష్టంగా చిత్రీకరించారు. అరబ్బు పరిస్థితి ఇంత వికృత రూపం దాల్చినపుడు దాన్ని దూరం చేయడానికి తిరుగులేని దైవ శాసనానుసారం దేవుని తరపున ఒక సద్వర్తనుడు ధర్మ సంస్థాపనార్థం నియుక్తం కావలసిన అవసరం ఎంతయినా ఉండింది.

అందుకే -

ఖురైష్ తెగకు చెందిన అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడైన అబ్దుల్లాకు క్రీ.శ. 571 ఆగస్టు 29న ఓ పుత్ర రత్నం పుట్టారు. ఆయనే ముహమ్మద్ కాని విచారకరమయిన విషయం ఏమిటంటే వీరు పుట్టక కొన్ని నెలల ముందే వీరి తండ్రి 24 ఏళ్ళ వయస్సులో ఈ లోకాన్ని విడిచి వెళ్ళిపోయారు. వీరి తాత అబ్దుల్ ముత్తలిబ్ వీరి పోషణా బాధ్యత వహించారు. తల్లి ఆమినా కొన్నాళ్ళు వీరికి పాలిచ్చి ఆ తరువాత వీరిని హలీమా అనే స్త్రీకి అప్పజెప్పారు. ఆరేళ్ళ వయస్సయినా నిండకముందే వీరిపై నుండి మాతృమూర్తి చల్లని నీడ కూడా తొలగిపోయింది. ఆ తరువాత కొద్ది కాలానికే తాతగారు కూడా మరణించారు. తరువాత వీరి పోషణా బాధ్యత వీరి పెత్తండ్రి అబూ తాలిబ్‌పై పడింది.

చిన్న నాటి నుంచే వీరిలో లోకచింతన ఉండేది. తరచూ మౌనంగా కూర్చుని జీవిత సమస్యలపై ఆలోచిస్తుండేవారు. వీరి పెత్తండ్రి వ్యాపారం కోసం ఎప్పుడు బయటకు వెళ్ళినా - కొడుకు మనో ఉల్లాసం కొరకు, వాణిజ్య రంగంలో తర్ఫీదు ఇవ్వటం కొరకు - వీరిని వెంటబెట్టుకెళ్ళేవాళ్ళు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్నట్లు చిన్ననాటి నుంచే వీరు విశ్వసనీయత, నిజాయితీలలో విఖ్యాతిగాంచారు. ఎంతోమంది వీరి వద్దకు వచ్చి తమ వివాదాలను పరిష్కరించుకునే వారు. ప్రయాణ సమయాల్లో వీరు తిలకించిన పర్వతాలు, సముద్రాల దృశ్యాలు వీరి మనో ఫలకంపై చెరగని ముద్రవేశాయి. దేవుని అపురూప సృష్టి ప్రక్రియను గురించిన చింతన ఈయనలో మరింత పదునెక్కింది.

# 2

వీరికి పాతికేళ్ళ వయస్సు వచ్చింది. వీరి పేరు ప్రఖ్యాతులను నిజాయితీ తత్పరతలను గురించి విన్న ఖదీజా అనే వితంతువు వీరిని పిలిపించింది. సరకునిచ్చి వ్యాపారార్థం వీరిని యమన్ ప్రాంతం వైపునకు పంపించింది. పెత్తండ్రి సహచర్యంలో వాణిజ్యంలో గడించిన అపార అనుభవాన్ని ఉపయోగించి వీరు ఖదీజా సరకును ఎక్కువ లాభంపై అమ్మారు. ఫలితంగా వీరికి రెండింతల జీతం ఇవ్వబడింది. వీరి గుణగణాలకు ప్రభావితురాలైన ఖదీజా తనను వివాహమాడమని వీరి వద్దకు కబురంపింది. పెత్తండ్రి అబూ తాలిబ్‌ను సంప్రదించిన మీదట వీరు ఖదీజా అభ్యర్థనను అంగీకరించి ఆమెను వివాహమాడారు. అప్పటికి ఖదీజాకు నలభై అయిదేళ్ళు. మహాప్రవక్త వయస్సు పాతికేళ్ళు. వివాహమైన పదిహేను సంవత్సరాల తరువాత హజ్రత్ ఖదీజా (రజి) పరమపదించారు. ఈ సంఘటన వీరినెంతో కృంగదీసింది. మరణానంతరం ఆమెగారి ప్రస్తావన వచ్చినప్పుడల్లా మహాప్రవక్త (స) ప్రేమపూర్వకమయిన, కృతజ్ఞతా భావంతో నిండిన పదాలతో ఆమెను స్మరించేవారు. మహాప్రవక్త గారు బలహీన స్థితిలో ఉన్న బానిస జైద్‌ను చూచి అతన్ని ఖదీజా వద్ద నుండి అడిగి తీసుకున్నారు. వెంటనే అతన్ని స్వతంత్రుడ్ని చేశారు. అయితే జైద్ మాత్రం స్వతంత్రుడైనప్పటికీ తన ఇంటికెళ్ళదలచలేదు. జీవితాంతం మహాప్రవక్త ముహమ్మద్ (స) సహచర్యంలోనే ఉండిపోవాలని నిశ్చయించుకున్నాడు.

మహా ప్రవక్త తన దేశంలోని అజ్ఞానాన్ని, చెడుగులను చూసి ఎంతో కలత చెందేవారు. ఎల్లవేళలా విచారంలో మునిగి ఉండేవారు.

ఏకాంతంలో గడుపుతూ, దు:ఖవదనులై తన ప్రభువును "దేవా! పాపాల నుండి వీరిని కాపాడు. వీరి హృదయాలను నీ వైపున మరలించుకో" అని వేడుకునేవారు. ప్రభువు ఆయన మొరను ఆలకించాడు. ఆయన పవిత్ర హృదయాన్ని తన కాంతితో నింపాడు. ప్రభువు తనను ప్రవక్తగా ఎన్నుకోనున్నాడని, దైవారాధన వైపునకు ప్రజలను ఆహ్వానించవలసిన బాధ్యత తనపై మోపబడనున్నదని ఆయనకు లీలగా అర్థమవసాగింది. 40 ఏళ్ల వయస్సులో ఆయన "హిరా" అనే కొండ గుహలో దైవధ్యానంలో లీనమై ఉండగా అకస్మాత్తుగా ఒక అద్భుతవాణి ప్రతిధ్వనించింది. "ఓ ముహమ్మద్! లే. నీ ప్రభువు పేరుతో పఠించు. ఏ మార్గాన్వేషణలో నువ్వు పరితపిస్తున్నావో అది నీ కొరకు తెరవబడింది" అని వినిపించబడింది. ఈ ధ్వనిని విని ఆయన నిలువెల్లా కంపించారు. ముచ్చెమటలు పట్టాయి. కంగారుగా ఇంటికి చేరుకున్నారు. జరిగినదంతా సతీమణి ఖదీజా (రజి)కు వివరించారు. ఆమెగారు ఆయన్ని ఓదార్చారు. "మీరు దైవ ప్రవక్త. మీకు తప్పకుండా మేలు కలుగుతుంది. మీకే విజయం లభిస్తుంది" అంటూ ఆమె ఆయన్ని దైవప్రవక్తగా విశ్వసించారు. తరువాత హజ్రత్ అలీ (రజి), హజ్రత్ అబూబకర్ (రజి), హజ్రత్ జైద్ (రజి)తో పాటు మరి కొంతమంది ఆయన్ని విశ్వసించారు.

ప్రవక్త పదవి లభించిన తరువాత, మూడేళ్ల దాకా మహా ప్రవక్త నిశ్శబ్దంగా - వ్యక్తిగత స్థాయిలోనే - బంధుమిత్రులకు దైవాజ్ఞలను వివరిస్తుండేవార. ఆఖరికి ఆయన ఒకసారి బంధుమిత్రులను, తెగల వారిని సమావేశపరచి, తాను దేవుని తరఫున ప్రవక్తగా ఎన్నికై ఏకేశ్వరుడు, సహవర్తులెవరూ లేని ప్రభువును సేవించమని ప్రజలకు బోధించే నిమిత్తం

చెడులను నిర్మూలించే నిమిత్తం పంపబడ్డానని ప్రకటించారు. ఈ ప్రకటన వినగానే ప్రజల్లో కలకలం చెలరేగింది. "నువ్వు చెప్పేదంతా బూటకం" అని ప్రజలు తూలనాడారు. కాని ప్రవక్తగారు వారి విమర్శలను పట్టించుకోలేదు. బహిరంగంగా అనేకచోట్ల సందేశ ప్రచారం కొనసాగించారు. ప్రజలు మహాప్రవక్త పెత్తండ్రి వద్దకు వెళ్ళి ఫిర్యాదు చేశారు. "నువ్వు ముహమ్మద్‌కు నచ్చజెప్పు. అతను గనక తన వైఖరిని మార్చుకోకపోతే పరిణామం చాలా తీవ్రంగా ఉండగలదని చెప్పు" అని హెచ్చరించారు. అబూతాలిబ్ తన కుమారుణ్ణి నచ్చజెప్పారు. "నాయనా! హాయిగా బ్రతక్క, లేనిపోని జగడం ప్రజల్లో ఎందుకు చెప్పు? నీ కొత్త సందేశానికి రెచ్చిపోయి ఈ జనం నీకెక్కడ కీడు తలపెడతారో ఏమో. ఆలోచించు" అని కోరారు పెత్తండ్రి. కాని మహాప్రవక్త ఏమాత్రం చలించలేదు. "నా ప్రభువు ఈ బాధ్యతను నాకప్పగించాడు. దాన్ని నెరవేర్చడం నా విధి. ఈ విధి నిర్వాహణలో నా ప్రాణం పోయినాసరే వెనుకాడేది లేదు" అని తన ఉద్దేశ్యాన్ని స్పష్టం చేశారు కారుణ్యమూర్తి ముహమ్మద్ (స). పర్వతం లాంటి స్థిరత్వం కల ముహమ్మద్ (స) సంకల్పానికి అబూతాలిబ్ ముగ్ధులయ్యారు. "సరే. ఏమయినా నేను నీకు అండగా ఉంటాను" అని హామీ ఇచ్చారు. పెత్తండ్రి నోట వెలువడిన ఈ పలుకులతో వీరి ఉత్సాహం మరింత ఇనుమడించింది. తన సందేశ కార్యక్రమాన్ని మరింత చురుకుగా నిర్వర్తించసాగారు.

మహాప్రవక్త అనుయాయుల సంఖ్య రోజురోజుకూ పెరగసాగింది. దాంతో పాటు ఖురైషుల శత్రుత్వం కూడా ఎక్కువైపోయింది. వారు ఆయనకు రకరకాల ప్రలోభాలు చూపెట్టారు. వార్నింగులు కూడా ఇచ్చారు.

ఆఖరికి ఆయన్ని హతమార్చాలని కూడా నిర్ణయించుకున్నారు. అయినా ఆయన సత్యవిరోధులను పట్టించుకోలేదు. స్వయాన పెత్తండ్రి అయిన అబూలహబ్, అతని భార్య – ఇద్దరూ ఈయనకు బద్ధ శత్రువులైపోయారు. రకరకాలుగా వారు ప్రవక్త మనసు నొప్పించేవారు. తెల్లవారుజామున ఆయన ప్రార్థన సలపడానికి వెడితే దారిలో ముళ్ళకంపలు వేసేది ఆయన పెద్దమ్మ. ముళ్ళ కంపల మూలంగా ఆయన పాదాలు పిక్కలు రక్తసిక్తమయ్యేవి. ఒకసారి ఆయన నమాజ్ చేస్తుండగా ఒక వ్యక్తి ఆయన మెడలో త్రాడు వేసి గొంతు నులమ జూశాడు. అయితే ఆ క్షణంలో హజ్రత్ అబూబకర్ అక్కడకు వచ్చి వారి ప్రాణాలు కాపాడారు. ఆయన భోజనానికి కూర్చుంటే చుట్టుప్రక్కల వారొచ్చి అన్నంలో చెత్తాచెదారం వేసేవారు. అనేకసార్లు ఆయనపై కసువు వేసేవారు. ఆయన ముద్దుల కూతురు వచ్చి ఆయన దుస్తులపై నీళ్ళు చిలకరిస్తూ, కుమిలి కుమిలి ఏడ్చేది. అలాంటి సున్నితమయిన తరుణంలో కూడా ''మరేం ఫరవాలేదమ్మా! దేవుడు స్వయంగా నన్ను రక్షిస్తాడమ్మా!" అని కూతురును ఓదార్చేవారు.

అలాగే ఆయన సహచరులను కూడా జనులు పలు విధాలుగా హింసించారు. వారి రొమ్ములపై రాతి బండలను ఉంచేవారు. వారిని మలమలామాడే ఇసుకపై పడుకోబెట్టేవారు. వారి స్త్రీలను వివస్త్రలను చేసి అవమానించేవారు. అయినా వారు తొణికేవారు కాదు. వారి విశ్వాసం ఎంత పటిష్ఠమయిందంటే; ఏ ఆపదనయినా ఎదుర్కొనడానికి వారు సిద్ధంగా ఉండేవారు గాని ఇస్లాంను విడనాడటానికి సుతరామూ ఒప్పుకునేవారు కాదు. సర్వావస్థల్లో వారు దైవానికి కృతజ్ఞతలర్పించేవారు.

# 3

ఖురైషుల ఆడగాలకు తాళలేక ఎంతోమంది ముస్లిములు ఆఫ్రికా ప్రాంతానికి వలసపోయారు. అక్కడ వారు క్రైస్తవ చక్రవర్తి అయిన నజాషీ శరణు పొందారు. అయితే అక్కడ కూడా సత్య విరోధులు వారిని వెంబడించడం మానుకోలేదు. నజాషీ దర్బారుకు వెళ్ళి, "వీరు తమ తాతముత్తాతల ధర్మాన్ని విడనాడి ఒక కొత్త మతం సృష్టించుకున్నారు. ఈ కొత్త మతం మీ మతానికి కూడా వ్యతిరేకమే. కనుక వీళ్ళకి ఆశ్రయం ఇవ్వకండి" అని ఉసిగొల్పారు. నజాషి ముస్లిములను పిలిపించి సంగతిని విచారించాడు. "మేము పూర్వం అజ్ఞానంలో కొట్టుమిట్టాడుతూ ఉండేవాళ్ళం. విగ్రహాలను పూజించేవాళ్ళం. నీతిమాలిన మాటలు పలికేవాళ్ళం. ఆడపిల్లలను హతమార్చేవాళ్ళం. మద్యం సేవించేవాళ్ళం. జూదమాడేవాళ్ళం. అన్ని రకాల చెడులకు లోనై ఉండేవాళ్ళం. దేవుడు మాపై దయదలిచి మా కొరకు ప్రవక్త (స)ను పంపాడు. ఆయన (స) మమ్మల్ని మంచి వైపునకు ఆహ్వానించారు. సదాచారం వైపునకు మమ్మల్ని ప్రోత్సహించారు" అని ముస్లిములందరి తరపున జాఫర్ సమాధానమిచ్చారు. ఈ మాటలకు నజాషీ చక్రవర్తి ఎంతో ప్రభావితుడయ్యాడు. అతను ఈ శరణార్థులపై చర్య గైకొనలేదు సరికదా, వారి ధర్మావలంబనను ప్రశంసించాడు. "వీరు నా శరణు వేడారు. కాబట్టి నేను వీళ్ళను ఇక్కడి నుండి బహిష్కరించలేను" అని నిక్కచ్చిగా చెప్పాడు. దాంతో సత్య తిరస్కారులు ముఖం మాడ్చుకుని అక్కడి నుండి వెనుదిరిగారు.

ముస్లిములు ఆఫ్రికా వలస వెళ్ళిన రోజుల్లోనూ మహాప్రవక్త

(స) తన సందేశాన్ని నిరాఘాటంగా కొనసాగించారు. ఆ రోజుల్లోనే మక్కాలో ఇద్దరు వీర పురుషులు ఇస్లాం స్వీకరించారు. వారిలో ఒకరు ప్రవక్త పినతండ్రి అయిన హమ్జా (రజి), మరొకరు హజ్రత్ ఉమర్ (రజి), ఇస్లాం స్వీకరించక ముందు హజ్రత్ ఉమర్ (రజి) బద్ధ శత్రువుగా ఉండేవారు. ఒరలేని ఖడ్గంతో ప్రవక్తను హతమారుస్తానని బయలుదేరిన ఉమర్ దివ్య ఖుర్ఆన్‌లోని కొన్ని వాక్యాలు విన్నంతనే ప్రవక్త ప్రియ సహచరుల్లో ఒకరైపోయారు. అయితే, మహాప్రవక్త పెత్తండ్రి అబూతాలిబ్ మరణించడంతో కాలపు కాళనాగులు బుసకొట్టడం ప్రారంభించారు. మక్కాను విడిచి తాయిఫ్‌లో స్థిరపడాలని ప్రవక్తగారు సంకల్పించారు.

మొదటి నుంచే ఆయన సందేశాన్ని వ్యతిరేకిస్తూ వస్తున్న తాయిఫ్ సర్దారులు ప్రవక్త ప్రసంగాన్ని ప్రత్యక్షంగా విని కోపంతో చిందులు తొక్కారు. తాయిఫ్ నగరం నుండి ఆయన్ని తక్షణం వెళ్ళగొట్టారు. ఇటు మక్కా వాసులూ ఆయన్ని నగరంలోకి రానివ్వలేదు. ఈ సంక్లిష్ట తరుణంలో ముత్అమ్ అనే వ్యక్తి మక్కావాసుల ధోరణిని తీవ్రంగా నిరసించి, ఆఖరికి మహాప్రవక్తను తన సంరక్షణలోకి తీసుకుంటున్నానని ప్రకటించడంతో అప్పుడు ఖురైషులు కాస్త మెత్తబడ్డారు. మహాప్రవక్త మక్కాలో ఉండసాగారు. కాని అజ్ఞానం ఆవరించిన దుష్టులు ఆయన్ని ప్రశాంతంగా ఉండనిస్తేగా! వారు ముతఅమ్‌ను కూడా కష్టపెట్టడం మొదలెట్టారు. తన మూలంగా తన సంరక్షకుడు కష్టాలు కొనితెచ్చుకోవడం ఇష్టం లేక ప్రవక్త గారు స్వయంగానే ఆయన సంరక్షణలో ఉండబోవటం లేదని, దేవుడే తనకు రక్ష అనీ, ఏ విపత్తునయినా ఒంటరిగా ఎదుర్కొనగలనని ప్రకటించారు.

ప్రవక్త గారి సత్య సందేశం విని చాలామంది ఆయన అనుచరులుగా మారిపోసాగారు. ఫుజైల్ అనే ఒక శ్రీమంతుడు ప్రవక్త పలుకులు తన చెవిలో పడితే తానెక్కడ మారిపోతానో అనే ఆందోళనతో చెవుల్లో దూది పెట్టుకునేవారు. కాని అతనొకనాడు పొరపాటున చెవుల్లో దూది పెట్టుకోవడం మరచిపోయాడు. ప్రవక్త సందేశం అతని చెవుల్లో పడనే పడింది. అంతే, అతను ప్రవక్త అనుయాయిగా మారిపోయాడు. ఒకసారి ఆయన (స) వ్యాపారులను, తిరునాళ్ళకు వచ్చిన వారిని ఉద్దేశ్యించి ప్రసంగించారు. కొందరు మదీనా వాసులు కూడా ప్రవక్త సందేశాన్ని విని ఇస్లాం స్వీకరించారు. తరువాత వారు ప్రవక్త గారిని మదీనాకు ఆహ్వానించారు. అందుచేత ప్రవక్త సహా అనేకమంది ముస్లిములు మదీనాకు హిజ్రత్ చేశారు. మదీనాలో ప్రవక్త గారికి, ప్రవక్త సహచరులకు అపూర్వ స్వాగతం లభించింది. మదీనావాసులు మక్కా ముస్లిములకు తమ ఇళ్ళల్లో చోటు ఇవ్వటమే గాకుండా వ్యవసాయం కోసం తమ భూములను సయితం ఇచ్చారు. అన్ని విధాలుగా వారిని సోదరులుగా ఆదరించి ఆదుకున్నారు.

మహాప్రవక్త (సఅసం) కొన్నాళ్ళపాటు మదీనాకు మూడు మైళ్ళ దూరాన ఉన్న "ఖుబా" అనే ప్రదేశంలో విడిదిచేశారు. హజ్రత్ అలీ (రజి) కూడా అక్కడకు చేరుకున్నారు. అక్కడ ఆయన ప్రార్థన కొరకు తొలి మస్జిద్‌ను నిర్మించారు. మస్జిద్ నిర్మాణంలో ఆయన స్వయంగా పాల్గొని సహచరులతో కలిసి ఇటుకలు మోశారు. తరువాత మదీనా ప్రజల కోరికపై ఆయన మదీనా వెళ్ళారు. మదీనాలో తన ఒంటె ఎక్కడ ఆగితే అక్కడే మకాం వేస్తానని సంకల్పించుకున్నారు. ఒంటె హజ్రత్ అబూ అయ్యూబ్ (రజి) ఇంటికి సమీపంలో ఆగింది. ప్రవక్తగారు అక్కడే

మకాం వేశారు. అక్కడ భూమి ఉచితంగా లభిస్తున్నప్పటికీ ఆయన డబ్బిచ్చి భూమిని కొన్నారు. అక్కడ ఆయన సహచరులతో శ్రమించి మస్జిద్‌ను నిర్మించారు. అప్పటి నుంచి ముస్లిములకు స్వేచ్ఛగా నమాజ్ చేసే అవకాశం లభించింది. శుక్రవారం నాడు సామూహికంగా నమాజ్ సలపాలని నిర్ణయించబడింది. మదీనా ముస్లిములకు స్థిరనివాసం కల్పించిన తరువాత మహాప్రవక్త (స) యూదులతో ఒప్పందం కుదుర్చుకుని వారితో మైత్రీ సంబంధాలను నెలకొల్పుకున్నారు. ఆ తరువాత యూదులు తమ మాటకు కట్టుబడలేదన్నది, అవిశ్వాసులతో కుమ్మక్కై యూదులు ముస్లిములను రకరకాలుగా వేధించసాగారన్నది వేరే విషయం

# 4

ఇప్పుడు ముస్లిములు ప్రశాంతంగా ఉండసాగారు. అయితే వారిలా స్వేచ్ఛగా, ప్రశాంతంగా తమ సందేశ కార్యకలాపాలను నిర్వర్తించుకోవటం శత్రువులకు సుతరామూ ఇష్టం లేదు. సాధ్యమయితే ముస్లింల నామ రూపాలనే చరిత్ర పుటల నుండి చెరిపివేయాలన్నది వారి కోరిక. వారు మదీనాలో నివసించే అబ్దుల్లా అనే వ్యక్తితో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపి (ఈ వ్యక్తి మదీనా వాసే అయినప్పటికీ ప్రవక్త యెడల ప్రజలలో నానాటికీ పెరుగుతున్న గౌరవాదరణలను చూసి లోలోనే అసూయ చెందేవాడు) ముహమ్మద్‌ను మదీనా నుండి వెళ్ళగొట్టమని కోరారు. అయితే తన ఎత్తులేవీ ఫలించకపోవటంతో వాడు మరికొంతమంది శత్రువులను, దరిదాపుల్లోని తెగలను కలుపుకుని వారందరినీ ముస్లింలకు వ్యతిరేకంగా ఎంతో రెచ్చగొట్టాడు. వారంతా ఒక పెద్ద వర్గాన్ని కూడగట్టుకుని "బద్ర్" అనే చోట చేరారు. మహాప్రవక్త

(స) యుద్ధాన్ని కోరుకోలేదు. కానీ ముస్లిములను శత్రుమూకల నుండి కాపాడుకోవలసిన తరుణం ఆసన్నమయ్యింది. ముస్లిముల రక్షణ కొరకు దైవాన్ని ప్రార్థించి 300 మంది సహచరులతో ముందుకు సాగారు. సత్యబలం గల ఈ గుప్పెడు మందే వెయ్యి మందిని ఘోరంగా ఓడించి ఎందరో శత్రువులను నిర్బంధించారు. మహాప్రవక్త (స) యుద్ధ ఖైదీల పట్ల ఉత్తమ రీతిలో వ్యవహరించారు. జామీనుపై వారిని విడిచిపెట్టారు.

ఈ పరాజయంతో సత్య తిరస్కారుల అహం దెబ్బతిన్నది. ముస్లిములపై ప్రతీకారం తీర్చుకోవటానికి భారీ ఎత్తున సన్నాహాలు ప్రారంభించారు. మూడు వేల మందితో బలమయిన సైన్యాన్ని తయారు చేశారు. అవసరమనుకున్నంత యుద్ధ సామగ్రిని సమకూర్చుకున్నారు. అనేకమంది స్త్రీలు కూడా సిపాయిలకు తోడయ్యారు. సమస్త హంగులతో ఈ సైన్యం మదీనా వైపునకు తరలివెళ్ళింది. శాంతికాముకులైన ముహమ్మద్ (స) వారితో తలపడాలని ఎన్నడూ కాంక్షించలేదు. కాని సహచరుల పట్టుదలపై యుద్ధానికి నడుం బిగించారు. వీరి వద్ద కేవలం ఏడు వందల సైనికులు మాత్రమే ఉన్నారు. భీకర పోరాటం జరిగింది. శత్రుసైన్యం పకడ్బందీగా పోరాటం సాగించింది. మహాప్రవక్త (స) స్వయంగా గాయపడ్డారు. ఈ వార్త విని ముస్లిములు నిరాశకు గురయ్యారు. ముస్లిం సైనికులలో కలకలం చెలరేగింది. ఈ పోరాటంలో ఎవరికి పరాజయం చేకూరిందో ఇదమిత్థంగా చెప్పటం కష్టం. మొత్తానికి యుద్ధం వల్ల ఎంతో నష్టం సంభవించింది. ఈ యుద్ధంలో మానవ మహోపకారి ముహమ్మద్ (స) శత్రు సైన్యం కొరకు ప్రార్థించారు, “దేవా! వీళ్ళను క్షమించు. ఎందుకంటే వీళ్ళేం చేస్తున్నారో వీళ్ళకే తెలియదు” అని వేడుకున్నారు.

ఈ యుద్ధం తరువాత సత్యవిరోధుల్లో ఉత్సాహం పొంగిపొర్లింది. ఇక ఇస్లాంను నామరూపాల్లేకుండా చేసే వరకూ విశ్రమించకూడదని వారు దృఢంగా నిశ్చయించుకున్నారు. అనేక తెగల వారు ముస్లిములు కాబోతున్నామన్న వంకతో వచ్చి ఎంతోమంది ముస్లిం ధర్మ బోధకులను హత్యచేశారు. యూదులు కూడా ముస్లింల శత్రువుల కొమ్ము కాశారు. ఆ విధంగా ముస్లిములకు వ్యతిరేకంగా 24 వేల సైన్యం తయారయి కయ్యానికి కాలుదువ్వింది. అయితే దేవుని అగోచర శక్తి ముస్లిములకు తోడ్పడుతూ వారి ఆత్మ విశ్వాసాన్ని రెట్టిస్తూ ఉండేది. మదీనా నగరం అవతర పర్వతాలు లేని ప్రాంతంలో కందకం త్రవ్వాలని నిశ్చయించు కున్నారు ముస్లింలు. ఈ కందకాన్ని త్రవ్వే పనిలో మహాప్రవక్త (స) స్వయంగా పాల్గొని, పార పుచ్చుకుని కార్మికునిలా పనిచేశారు. దైవ ప్రమేయంతో ఒక రాత్రి పెను తుఫాను వచ్చింది. వర్షం కుండపోతగా కురిసింది. శత్రు సైనికులు బస చేసిన శిబిరాలన్నీ ఎగిరిపోయాయి. జరగబోతున్నదేమిటో ఊహించగానే వాళ్ళల్లో వణుకు పుట్టింది. దేవుని తరఫున ప్రళయం విరుచుకుపడబోతోందని ఊహించారు.

అంతే, అవిశ్వాసుల్లో సర్వత్రా కలవరం బయలుదేరింది. అందరూ, మూటాముల్లె సర్దుకుని పలాయనం చిత్తగించారు. ఆ విధంగా యుద్ధమైదానమంతా ముస్లిముల వశమయింది. యదార్థానికి ఇదంతా దైవకృప, దేవుని అగోచర సాయం అనాలి. దైవసాయమే లేకపోతే ఆ యుద్ధంలో ఒక్క ముస్లిం కూడా మిగలకపోయేవాడు.

యూదులు మాత్రం తమ కపట చేష్టలను మానుకోలేదు. కారుణ్యమూర్తి (స) తమ వల్ల వారికెలాంటి కష్టం కలగకూడదని, ముస్లింలతో సంధి చేసుకుని వారు మదీనాలో జీవించాలని సతతం అభిలషించేవారు. కాని కందక పోరాటం సందర్భంగా యూదుల రంగు బయటపడింది. ఆ యుద్ధంలో యూదులు తాము ముస్లిముల బద్ధ

శత్రువులమని నిరూపించుకున్నారు. అంతేగాక వారు తమ ప్రసంగాల లోనూ, గేయాలలోనూ అన్యాపదేశంగా ముస్లిములను, ముఖ్యంగా మహాప్రవక్త (స)ను కించపరచేవారు. దారిలో నడిచే ముస్లిం మహిళలను వేధిస్తూ ఉండేవారు. ఒకసారి జైనబ్ అనే యూద మహిళ మహాప్రవక్తను, మరి కొంతమంది ముస్లిములను విందుకు పిలిచి అన్నంలో విషం కలిపింది. ఈ విష ప్రయోగాన్ని మహాప్రవక్త శంకించారు. దైవకృపవల్ల అందరూ తమ ప్రాణాలను కాపాడుకున్నారు. యూదుల్లోని పెద్ద పెద్ద సర్దారులు కలసి ఈ కుట్ర పన్నారు. ఈ నమ్మకద్రోహానికి వేరొక రెవరయినా ఉంటే యూదులందరినీ ఖడ్గానికి ఆహుతి చేసేవారు. కాని మహాప్రవక్త మాత్రం కొద్దిమంది తలబిరుసులను మాత్రమే శిక్షించారు.

## 5

ఇక మీదట ఎప్పుడూ ఖురైషులు ముస్లిముల జోలికిరారని అందరికీ నమ్మకం ఏర్పడింది. ఎందుకంటే ముస్లిములను నిర్మూలించట మంటే ఆషామాషి కాదు. మహాప్రవక్త (స) కూడా, ఖురైషులు ఆశలు వదులుకున్నారనే తలపోశారు. అందుకే ఆయన (సఅసం) హజ్ చేయడానికి మక్కా వెళ్ళాలని నిర్ణయించారు. దాదాపు 14 వందల మంది సహచరులతో కాబా సందర్శనానికి బయలుదేరారు. ఎవ్వరూ తమ వెంట ఆయుధాలు గాని, యుద్ధ సామగ్రిగాని తీసుకురాకూడదని ముందుగానే ఆదేశించారు మహాప్రవక్త (స). కేవలం ఒక్క ఖడ్గాన్ని మాత్రం స్వీయ రక్షణార్థం ఉంచుకునేందుకు అనుమతించారు. మక్కా దరిదాపులకు చేరిన ముస్లిములను చూసి ఖురైషులు శంకించారు. ముస్లిములు మక్కాపై దండయాత్రకే వచ్చి ఉంటారని వారికి అనుమానం కలిగింది. కాని ఆ

ఉద్దేశం ముస్లిములకు కొంచెమయినా లేదు. ఆ విషయమే వారు ఖురైషు ప్రతినిధికి చెప్పారు. "మేము హజ్ సంకల్పంతో ఇక్కడికి వచ్చాము. ఖురైషులతో సంధి చేసుకోవాలన్నదే మా అభిలాష" అని ఖురైష్ దూతకు స్పష్టం చేశారు. సంప్రదింపులు మొదలయ్యాయి. కడకు కొన్ని సంధి షరతులు నిర్ణయించబడ్డాయి. ముస్లిములు హజ్ చేయకుండానే వాపసు అయ్యారు. కొంతమంది సహచరులు ఈ ఒప్పందాన్ని పరాభవంగా భావించారు. అయితే మహాప్రవక్త మాత్రం సంధి చేసుకోవటమే శ్రేయస్కరమనుకున్నారు. ఒకవేళ ఆ తరుణంలో యుద్ధం గనక జరిగితే ఒక్క ముస్లిం కూడా అక్కడి నుంచి ప్రాణాలతో వెళ్ళలేకపోయేవాడు. ఎందుకంటే వారు యుద్ధ సన్నాహాలతో రాలేదు. ఈ సంఘటనే "హుదైబియా ఒప్పందం"గా వ్యవహరించబడుతుంది.

ఈ ఒప్పందం తరువాత ముస్లిముల బలం రోజుకు రోజు మూడు పువ్వులు ఆరు కాయలుగా పెరగసాగింది. మహాప్రవక్త (స) వివిధ దేశాలకు తమ ప్రతినిధులను పంపారు. వివిధ రాజ్యాధికారులను ఇస్లాం వైపునకు ఆహ్వానించారు. ఎన్నో రాజ్యాలు ఇస్లాం సందేశాన్ని గౌరవించి, తమ దేశాల్లో ఇస్లాం ప్రబోధనల ప్రచారానికి అనుమతించాయి.

ఖురైషులు ముస్లిములతో ఒప్పందమైతే చేసుకున్నారు గాని దినదిన ప్రవర్ధమానమవుతున్న ఇస్లాంను వారు కళ్ళారా చూసి ఓర్వలేకపోతున్నారు. వీలు చిక్కగానే ఇస్లాంను తుదముట్టించాలన్న వారి కోరిక ఇంకా చావలేదు. సాకు కోసం వారు వేచి ఉన్నారు. దాని కోసమే కవ్వించటం మొదలెట్టారు. ఒకసారి వారు ముస్లిముల పక్షానికి చెందిన బనూ ఖుజాఅ మనిషిని కాబాలో హత్యచేశారు. హుదైబియా ఒప్పందానికి కట్టుబడి ఉంటారో లేదో కనుక్కోమని మహాప్రవక్త తన రాయబారిని

ఖురైషుల వద్దకు పంపారు. ఖురైషులు ముందు డొంక తిరుగుడు సమాధానం ఇచ్చారు. ఆఖరికి తము ఆ ఒప్పందాన్ని గౌరవించటం లేదని తేల్చి చెప్పేశారు.

ఎప్పటివరకీ జంఝాటం? వారెన్నటికీ తలెత్తటానికి సాహసించని విధంగా ఖురైషులకు బుద్ధి చెప్పాలని అంతిమ దైవప్రవక్త (స) నిశ్చయించుకున్నారు. పూర్తి బలంతో మక్కాకు వెళ్లడానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి. పదివేల మంది సుశిక్షితులైన సైనికులతో హిజ్రీ శకం 8వ ఏట మక్కా వైపునకు పయనమయ్యారు. ముస్లింల బలగాన్ని చూడగానే ఖురైషులకు భయం చుట్టుకుంటే వారు విజ్ఞతతో వ్యవహరించ గలరని, ఆ విధంగా రక్తపాతం లేకుండానే లక్ష్యం సిద్ధించగలదని మహాప్రవక్త (స) అభిలషించారు. అందుకే మక్కాకు కొన్ని మైళ్ల దూరంలో సైన్యాన్ని మోహరించారు. అందరూ తమ తమ శిబిరాల ముందు నిప్పంటించారు. మక్కాపై దండెత్తడానికి మహాసైన్యమే కదలివచ్చిందంటూ ఖురైషులు భయపడిపోయారు. ఇస్లాంకు బద్ధ విరోధి అయిన అబూ సుఫ్యాన్ ఖురైషుల రాయబారిగా భయపడుతూనే మహాప్రవక్త (స) వద్దకు వెళ్ళాడు. అయితే మహాప్రవక్త (స) తన పట్ల ప్రవర్తించిన తీరుకు ముగ్ధుడై గతంలో తాను చేసిన తప్పులకు క్షమాపణ కోరాడు. మహాప్రవక్త విశాల హృదయంతో అతన్ని మన్నించారు. దాంతో అతను ఇస్లాం స్వీకరించాడు. తరువాత మక్కా నగరంలోకి వెళ్లి ''ఇక ఇప్పుడు ఇస్లాంను ప్రతిఘటించడం అనవసరం. అర్థరహితం. రక్షణ కావాలనుకునే ఏ వ్యక్తయినా నా ఇంటికి రావచ్చు; లేదా ఇంటి తలుపులు మూసుకుని మౌనంగా ఉండవచ్చు. అలా చేస్తే ఎవరికీ నష్టం కలగదు" అని ప్రకటించాడు.

ముస్లిముల సైన్యం అనేక మార్గాల గుండా మక్కాలో ప్రవేశించింది. మక్కా వాసులపై ఎటువంటి కఠిన చర్య గైకొనరాదని ప్రవక్తగారు సైనికాధికారులను గట్టిగా ఆదేశించారు. ప్రవక్తగారు తన సహచరుల వెంట వెళ్ళి కాబాలో నమాజ్ చేశారు. నగరంలోని స్థానికులు ఇక మీదట ఏం జరుగుతుందోనని గజగజా వణికిపోసాగారు. స్థానిక ప్రజల్లో భయాందోళన అధికమయిందన్న సంగతి తెలియగానే కారుణ్యమూర్తి (స) చరిత్రాత్మకమయిన ప్రకటన చేశారు, "ఏ ముస్లిమూ ఖడ్గాన్ని ఝుళిపించరాదు. ఏ ఒక్క వ్యక్తీ నగరం వదలి వెళ్ళనవసరం లేదు. ఇది ప్రతీకారం తీర్చుకునే రోజు కాదు. పైగా ఇది క్షమించే, కనికరించే రోజు. నేను మీ పాలిట శత్రువై రాలేదు. మీ నుండి నేనెలాంటి పరిహారాన్నీ ఆశించటం లేదు. యూసుఫ్ (అస్సలాం) ఈజిప్టులో తన సోదరులతో వ్యవహరించినట్లే నేను మీతో మసలుకుంటాను. కనీసం మీపై కసురుకోవటం కూడా ఉండదు."

ఈ మన్నింపుల ప్రకటనని విన్నంతనే ప్రజల ప్రాణంలో ప్రాణం వచ్చింది. తృప్తితో నిట్టూర్చారు. ఆ తరువాత జరిగిన కొన్ని సంఘటనలు అపూర్వమైనవి. అటువంటి దృష్టాంతాలు చరిత్రలోనే ఎక్కడో గాని కనిపించవు. ముస్లిముల రక్త పిపాసి అయిన అబూ సుఫ్యాన్‌ను మక్కాలో ప్రవేశించకముందే క్షమించివేశారు మహాప్రవక్త (స). తన భర్త ఇస్లాం స్వీకరించాడన్న విషయం తెలియగానే అబూ సుఫ్యాన్ భార్య – హిందా – కోపావేశంతో ఊగిపోయింది. భర్త గడ్డం పట్టుకుని చెప్పుదెబ్బలు వేసింది. ముఖంపై ఉమ్మేసింది. ఎందుకంటే ముహమ్మద్ మక్కాలో ప్రవేశిస్తే తనకే శిక్ష విధించబడుతుందోనని ఆమె భయపడుతుండేది. ఎందుచేతనంటే మహాప్రవక్త (స) పినతండ్రి అయిన హమ్జా (రజి) మృతదేహాన్ని చీల్చి పచ్చి కాలేయాన్ని నమిలిన ఉన్మాదురాలామె.

మహాప్రవక్త (సఅసం) సన్నిధికి వచ్చినప్పుడు ఆవిడ సిగ్గుతో ముఖం మీద వస్త్రం కప్పుకుని వచ్చింది. కారుణ్యమూర్తి ఆమెను చూశారు. ''హిందా! నువ్వు చేసిన పనులపై పశ్చాత్తాప భావంతో సిగ్గుపడుతున్నందుకు నాకు సంతోషంగా ఉంది. నువ్వు కేవలం ఒకే దేవుడ్ని ఆరాధించు. ఎట్టి పరిస్థితిలోనూ అబద్ధమాడరాదు. ఎల్లకాలం దుర్నీతికి దూరంగా ఉండు'' అంటూ ఆమెను క్షమించి వదిలేశారు. దాంతో ఆ రాతి గుండె కరిగింది. ఆమె ముహమ్మద్ (స) ను విశ్వసించింది.

మక్కాలో ప్రవేశించగానే ఇద్దరు నిర్దోషులైన ముస్లిములపై బాణం ప్రయోగించి చంపిన ఇక్రిమకు అతని భార్య సిఫార్సుపై ప్రవక్తగారు క్షమాభిక్ష పెట్టారు. అలాగే, గర్భవతిగానున్న ప్రియప్రవక్త కుమార్తె జైనబ్‌పై రాయి రువ్వి చంపిన హిబార్ అనే వ్యక్తిని కూడా క్షమించి వదిలేశారు.

తాయిఫ్ వెళ్ళినప్పుడు మహాప్రవక్త (స)పై రాళ్ళ రువ్వి రక్తసిక్తం చేసిన సఖీఫ్ తెగవారు మళ్ళీ కస్సుబుస్సుమనసాగారు. ప్రవక్తగారు వారిని కూడా జయించి వారి కోటలను వశపరచుకున్నారు. ఆరు వేల మంది సైనికులను నిర్బంధించారు. అయితే అక్కడి వారంతా, ప్రవక్తకు విధేయులై ఉంటామని హామీ ఇచ్చిన మీదట ఖైదీలందరినీ విడిచిపెట్టేశారు. ఇస్లాం స్వీకరించమని ఎవరిపై ఒత్తిడి తీసుకురాలేదు. ఆయన గనక తలిస్తే అందరినీ ముస్లిములుగా మార్చివేసేవారు.

ఇప్పుడు ఇస్లాం అరేబియా అంతటా వ్యాపించింది. అరబ్బులంతా ఆయన్ని (స) తమ చక్రవర్తిగా అంగీకరించసాగారు. పరిపాలనా వ్యవహారాలపై ఆయన (స) దృష్టిని మరల్చారు. రెవిన్యూ విభాగంలో

ఖచ్చితమయిన శాసనాలను రూపొందించారు. సైన్యాన్ని క్రమబద్ధం చేశారు. సైనిక శిక్షణకు సంబంధించిన ఏర్పాట్లు చేశారు. సరిహద్దుల రక్షణ నిమిత్తం శిబిరాలు నిర్మించారు. ప్రతి ఒక్కరూ తమ ఆదాయంలో ఒక నిర్ణీత భాగం జకాత్‌గా చెల్లించాలని ఖరారు చేశారు. వివిధ తెగల తిరుగుబాట్లను అణచివేసేందుకు అవసరమయిన చర్యలు గైకొన్నారు.

దినదినం ఇస్లాం అభివృద్ధి కావటాన్ని చూసి ఇరుగుపొరుగునున్న క్రైస్తవ రాజ్యాలు సహించలేకపోయాయి. తరచూ అవి ఏదో ఒక విధంగా కవ్విస్తూ ఉండేవి. ప్రవక్తగారు తరుణోపాయం ఆలోచించి ఇరుగుపొరుగు రాజ్యాలతో ఒప్పందాలు చేసుకున్నారు. అన్ని రాజ్యాల్లోనూ శాంతి సౌమనస్యాలు విరాజిల్లాలన్నదే ఈ ఒప్పందం ధ్యేయం. తరువాత ఆయన సకల హంగులతో హజ్ యాత్రకు ఏర్పాట్లు ప్రారంభించారు. ఆ హజ్ కొరకు లక్షా నలభైవేల మంది ముస్లిములు హాజరయ్యారు. స్వల్ప కాలంలోనే అరేబియా అంతటా ఇస్లాం వ్యాపించటం, ధర్మ విరోధులు, ప్రత్యర్థి తెగలవారు సయితం ప్రవక్త అనుచరులుగా మారిపోవటం నిజానికి ఒకే మహిమే. విజయం అంతిమ దైవ ప్రవక్తను వరించినంత శీఘ్రంగా మరే ప్రవక్తనూ వరించలేదంటే అతిశయోక్తి కాదు. ఈ హజ్ సందర్భంగా ఎటుచూసినా జన సముద్రమే. దివి నుంచి భువికి దిగివచ్చిన దివ్య సమూహంలా కనిపిస్తున్నారు హజ్ యాత్రీకులు. వారిలో తర తమ భావాలుగానీ, ధనిక బీద వ్యత్యాసాలు గానీ లేవు. నలువైపులా మానవ సమానతకు అద్దంపట్టే దృశ్యాలే అగుపిస్తున్నాయి. అందరూ తమ ప్రభువు సన్నిధిలో సమకూడి ఆయన్ని ఆరాధించటంలో నిమగ్నులై ఉన్నారు.

నిరంతరం 22 ఏళ్ళ పాటు పరిశ్రమించటం వల్లనూ, వ్యతిరేక

శక్తులు పెట్టిన బాధల మూలంగానూ, పరిపాలనా బాధ్యతల వల్లనూ ఆయన (స) ఎంతగానో అలసిపోయారు. శరీరంలో బలహీనత ఎక్కువ కాసాగింది. ఇంకొకరెవరయినా ఉంటే ఆ కష్టాలకు ఎప్పుడో ఆహుతి అయిపోయేవారు. ఎంతయినా మానవుడు మానవుడే. కొంతకాలం తరువాత మానవుని శక్తియుక్తులు, జవసత్వాలు ఉడిగిపోవటం మామూలే.

హిజ్రీ 11వ ఏట ఆయన వ్యాధిగ్రస్తులయ్యారు. హజ్రత్ ఆయిషా మరియు ఆయన స్నేహితులెవరూ జ్ఞాపకార్థం ఏ గుర్తును దాచిపెట్టలేదు. చివరి రోజు "మిస్వాక్" (అదొక పనుదోము పుల్ల)తో పల్లు తోముకున్నారు. క్రీ॥శ॥ 632 జూన్ 8వ తేదీ సోమవారం నాడు క్షణభంగురమయిన ప్రపంచం నుండి సెలవు తీసుకున్నారు. ప్రవక్తగారి నిష్క్రమణ ముస్లిములను శోక సముద్రంలో ముంచివేసింది. అయితే హజ్రత్ అబూబకర్ వారిని ఓదార్చారు. కదకు వారంతా, ఇది దైవాభీష్టమని గ్రహించి గంభీరంగా ఉండిపోయారు.

## 6

మహాప్రవక్త (స)గారి ఆచారాలు, అలవాట్లు చాలా సాదాసీదాగా ఉండేవి. ఎల్లప్పుడు ఆయన ముతక దుస్తులు ధరించేవారు. కుర్తా, లుంగీ కండువా తప్ప వేరే దుస్తులు తొడిగేవారు కాదు. భోజనం సంగతి సరేసరి. ఆయనగారి తిను పదార్థాలు నేటి కార్మికుని భోజన ప్రమాణాలకన్నా తక్కువగానే ఉండేవి. గోధుమ పిండి కుండలో వేసి పొయ్యిపై పెట్టేవారు. అందులో కొద్దిగా జైతూన్ నూనె, జీలకర్ర, మిరియాలు వేసేవారు. అంతే, ప్రవక్తగారి భోజనం తయారు. ఎన్నోసార్లు ఖర్జూరపు పండ్లు తిని గడిపేసేవారు. చెప్పవచ్చిందేమిటంటే, సమయానికి ఏది ముందుకు వచ్చినా దైవం యెడల కృతజ్ఞతా భావంతో ఆరగించేవారు.

పరిశుభ్రత పట్ల ఎంతో శ్రద్ధ చూపేవారు. తమ ఇల్లును తనే ఊడ్చుకునేవారు. తమ దుస్తులను స్వయంగా ఉతుక్కునేవారు. చినిగిన దుస్తులను స్వయంగా కుట్టుకునేవారు. ఇంట్లో ఒక మంచం, ఒక నీళ్ళ తిత్తి, ఒక చాప తప్ప మరే సామాను ఉండేది కాదు. ఎల్లప్పుడూ ఆయన (స) తమ స్వంత పనులను తానే చేసుకోవడానికి ప్రయత్నించేవారు. తొలి రోజుల్లో గొఱ్ఱెల కాపరిగా ఉండేవారు. ఇంటి పనులలో సతతం భార్యామణులకు సాయపడేవారు. మేకల పాలు పితికేవారు. పాదరక్షలను స్వయంగా తయారుచేసుకునేవారు. అంగడి నుండి పచారీ సామానులు కొనుక్కువచ్చేవారు. ఒంటెలను కట్టేవారు. వాటికి మేత వేసేవారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఏ పని చేయాలన్నా వెనుకాడేవారు కారు. సహచరులతో కలిసి మస్జిద్‌ల నిర్మాణంలో పాలుపంచుకున్నారు. కూలీవానిలా శ్రమించారు. భోజనానికి ముందు, భోజనానంతరం చేయి కడిగేవారు. బాగా పుక్కిలించేవారు. పల్లు తోముకునే వారు. తల దువ్వుకునేవారు. అప్పుడప్పుడూ తలకు నూనె రాసుకునేవారు.

ఈ విధంగా వివిధ పనులను స్వయంగా చేయటం ద్వారా జీవితంతో ముడివడి ఉన్న ఏ పనీ, ఏ వృత్తి కూడా నీచమయింది కాదని మహాప్రవక్త (స) రుజువు చేశారు. అయితే ఆయా పనులు నీతి, నిజాయితీల పరిధుల్లో ఉండాలన్నది షరతు.

స్వతహాగా ప్రవక్తగారు వినమ్రులు. ఎవరయినా తన గౌరవార్థం లేచి నిలబడితే వారించేవారు. తనను ఒక బానిసయినా సరే విందుకు ఆహ్వానిస్తే నిస్సంకోచంగా సంతోషంగా అతని ఆహ్వానాన్ని స్వీకరించే

వారు. అందరితో కలసి భుజించేవారు. ఏ సభకయినా వెళితే అందరితో కలసి కూర్చునేవారు. ఎవరన్నా చెబుతున్నప్పుడు మధ్యలో తలదూర్చే వారు కారు. తాను ఏదన్నా చెప్పవలసి ఉంటే ఎంతో సౌమ్యంగా, మృదువుగా చెప్పేవారు. ఆయన హృదయం శత్రుత్వం, ప్రతీకారం, కరకుతనం, కాఠిన్యం వంటి నకారాత్మక భావాలకు అతీతంగా, పరిశుద్ధంగా ఉండేది. ఎల్లవేళలా క్షమాభిక్ష పెట్టడానికి, సిద్ధంగా ఉండేవారు. మక్కా విజయం సందర్భంగా ఆయన అవలంబించిన మన్నింపుల వైఖరి జగద్విదితమే కదా! సత్య సంధత, నిజాయితీ తత్పరత, పరోపకారం ఆయన నైజంగా ఉండేవి. సతతం తన సహచరులకు సదమరవర్తన గురించి నొక్కి చెబుతుండేవారు. ఆయన గారి దాతృ స్వభావం అనుపమానమైంది. వీలయినంత వరకు అడిగిన వారిని కాదనేవారు కాదు. తాను కష్టాలకోర్చి కూడా పరులను కష్టాల నుండి గట్టెక్కించేవారు. తాను పస్తుండి కూడా అడిగిన వారికి పెట్టేవారు. ధనధాన్యాలను నిలువ ఉంచేవారు కాదు. ఇంట్లో నిల్వగా ఉన్న సొమ్మును పంచి పెట్టేదాకా ఆయన మనసు నెమ్మదించేది కాదు. నిరుపేదలు, అనాథలు, అగత్యపరుల సహాయం కొరకు ఎల్లవేళలా సిద్ధంగా ఉండేవారు. బానిసల హక్కులను నిర్ధారించి వాటిని ఖచ్చితంగా నెరవేర్చవలసిందిగా యజమానులకు తాకీదు చేశారు. స్త్రీలు, పిల్లల హక్కులను నిర్ణయించి వాటిని పూర్తిచేసే బాధ్యతను పరుషులపై మోపారు.

ఎవరయినా రోగగ్రస్తులైనట్లు తెలిస్తే వారిని పరామర్శించడానికి వెళ్ళేవారు. ఎవరయినా మరణిస్తే వారి అంత్యక్రియలలో పాల్గొనేవారు. మనుషుల సంగతి సరేసరి, పశువులపై కూడా ఎంతో జాలి చూపేవారు

కారుణ్యమూర్తి (స). అందుకే ఆయన పశువుల పందాలు, పొట్లాటలను అరబ్బు నాట పూర్తిగా నిషేధించారు. "ప్రజలారా! నోరులేని పశువుల విషయంలో దైవానికి భయపడండి" అని ప్రజలను మందలిస్తుండేవారు. అతిథి మర్యాదలో అగ్రస్థానం ఆయనదే. ఎప్పుడయినా, ఎవరయినా ఇంటికి వస్తే తన కోసం ఉన్న అన్నం అతనికి పెట్టేవారు. ఆయన మృదుభాషి. ఎవరితో మాట్లాడినా ఎంతో మృదువుగా, మెత్తగా మాట్లాడేవారు. ఆయనెవరికీ శాపనార్థలు పెట్టేవారు కాదు. ఎన్ని విపత్తులు వచ్చిపడినా నిరాశ చెందేవారు కాదు. దైవ కారుణ్యం పట్ల ఆయనకు గల అపార విశ్వాసానికి ఇది తార్కాణం. ఈ కారణంగానే ఆయన గుప్పెడు మందితో శత్రువులను ధైర్యంగా, విజయవంతంగా ఎదుర్కొనగలిగారు. సౌర్ గుహలో ఆయన అబూబకర్‌తో పాటు దాక్కున్నప్పుడు శత్రుమూకల సవ్వడి విని అబూబకర్ (రజి) కలవరపడి, "ఓ దైవప్రవక్తా! ఇప్పుడు మనమిద్దరమే" అన్నారు. "లేదు, మనం ముగ్గురం.... మూడోవాడు మన దేవుడు" అని బిగ్గరగా పలికారాయన (స). ఎంత గట్టి విశ్వాసం!

# ప్రవక్త (స) గారి ప్రత్యేకతలు

మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) గురించిన కొన్ని సంఘటనలను మేమిక్కడ పొందుపరుస్తున్నాము. పరమోన్నత ప్రభువు ఆయన గారికి (స) ప్రసాదించిన గుణ విశేషాలెటువంటివో వాటి ద్వారా తెలుస్తుంది.

1. ఒక యూదుడు ఒక ముస్లిం ఘర్షణ పడి – ఇద్దరూ తీర్పు కొరకు మహాప్రవక్త (స) వద్దకు వచ్చారు. ప్రవక్త గారు నిష్పాక్షికంగా విచారణ జరిపారు. యూదుడికి అనుకూలంగా తీర్పు ఇచ్చారు. ముస్లిం నొచ్చుకున్నప్పటికీ ప్రవక్తగారు లక్ష్యపెట్టలేదు.

2. దొంగతనం చేశాడన్న ఆరోపణపై ఒక వ్యక్తిని ప్రవక్త సన్నిధిలో హాజరుపరచటం జరిగింది. పెద్ద పెద్ద మనుషులు ఆ వ్యక్తి కోసం సిఫార్సు చేశారు. అయితే న్యాయశీలురైన ప్రవక్త ఎవరి సిఫారసునూ సమ్మతించలేదు. ఆ వ్యక్తి నేరస్థుదని నిర్ధారణ కాగానే చేతులు నరకమని నిర్మొహమాటంగా ఆదేశించారు. తన తీర్పు పాఠాన్ని కొనసాగిస్తూ ఆయన (స) ఇలా వ్యాఖ్యానించారు. "ఈ స్థానంలో నా కూతురు ఫాతిమా ఉన్నాసరే ఆమె చేతులు నరకమని ఆజ్ఞాపించి ఉండేవాడిని."

3. ఒక సమయంలో ప్రవక్తగారు ఒక యూదునికి కొంత పైకం బాకీ పడ్డారు. యూదుడు బకాయి వసూలు చేయడానికి వచ్చి ప్రవక్తను పరుషంగా మాట్లాడాడు. ఇది విన్న హజ్రత్ ఉమర్ (రజి)కు కోపం వచ్చింది. ఉమర్ (రజి) ధోరణి ప్రవక్త గారికి నచ్చలేదు. "ఓ ఉమర్! ఇలా ఆవేశపడకండి. అప్పు తీర్చమని కాస్త మంచి పద్ధతిలో అడగండని మీరు ఈయనకు చెప్పాల్సింది. అలాగే మర్యాద పూర్వకంగా డబ్బు

వాపసు చేయండని నాకు సలహా ఇవ్వాల్సింది” అన్నారు. తరువాత ఆయన (స) ఆ యూదుడ్ని కూర్చోబెట్టారు. అతినికివ్వవలసిన రుణంతో పాటు మరికొంత ఎక్కువే ఇచ్చి పంపారు. ఈ సద్వర్తనకు ప్రభావితుడైన యూదుడు ఆయన (స) ప్రియ సహచరుడైపోయాడు.

4. ఒకసారి ఆయన సహవాసులతో కలసి సైరుకు వెళ్లారు. వంట చేయవలసిన అవసరం ఏర్పడగా ఆయన అడవిలో కట్టెల్ని ఏరుకువచ్చే బాధ్యతను తనపై వేసుకున్నారు. అంటే, ఆయన ఎప్పుడూ తనను గొప్పవానిగా భావించేవారు కాదు. ఎంత చిన్న పనినయినా సరే చేయడానికి సిద్ధమయ్యేవారు.

5. ఒకసారి ఒకానొక వ్యక్తి ఏదో తప్పు చేసినందుకు అతన్ని ఆయన (స) సమక్షంలో హాజరుపరిచారు. అతడు ఆయన్ని చూసి భయంతో వణికిపోసాగాడు. “అరె! ఎందుకిలా భయపడిపోతావ్!? నేనేమన్నా రాజునా? నేను కేవలం ఒక పేద ఖురైష్ స్త్రీకి పుట్టిన కొడుకును. బీదరికం వల్ల అనేకసార్లు ఆమె ఎండిన మాంసం మాత్రమే తిని గడిపేసేది” అని పలికారు.

6. ఒక సందర్భంలో అనేకమంది సహాబా (సహచరులు) యుద్ధానికి వెళ్ళి ఉన్నారు. వారి ఇంట పురుషులెవరూ లేరు. ఆ ఇల్లాళ్ళకు పాలు పితకటం చేతకాదు. అందుచేత ప్రవక్తగారు రోజూ వాళ్ళ ఇళ్ళకు వెళ్ళి పాలు పితికి వచ్చేవారు. అలాగే నిరాధార మహిళలు వీరి వద్దకు వచ్చి ఎన్నో పనులు చెప్పేవారు. ప్రవక్త గారు వారి పనులన్నీ చేసి పెట్టేవారు.

7. ఒకసారి మదీనాకు చెందిన కొంతమంది పామరులు ఆయన ఇంటికి అతిథులుగా వచ్చారు. అతిగా భుజించటం వల్ల వారిలో ఒక

వ్యక్తికి రాత్రి విరేచనాలు మొదలయ్యాయి. పడక ఖరాబైపోయింది. సిగ్గుచేత ఆ వ్యక్తి తెల్లవారు జామునే లేచి వెళ్ళిపోయాడు. మహాప్రవక్త (స) ఆ మలినాన్ని తన చేతులతో శుభ్రం చేశారు. మేము ఉండగా మీరెందుకాపని చేస్తారని ప్రజలు చెప్పగా, “నా అతిథికి అన్ని విధాల సేవలు చేయవలసిన బాధ్యత నాది” అని సెలవిచ్చారు ఆ మానవ మహోపకారి (స).

8. ఒకసారి ఒక శ్రీమంతుడు నాలుగు ఒంటెలపై ధాన్యం వేసి ఆయన (స) వద్దకు పంపించాడు. హజ్రత్ బిలాల్ (రజి) ఆ ధాన్యం అమ్మి యూదులకు ఇవ్వవలసిన రుణాన్ని తీర్చారు. హజ్రత్ బిలాల్ వాపసురాగా, “ధాన్యం ఇంకా ఏమన్నా మిగిలుందా?” అని ప్రశ్నించారు ప్రవక్త. మరికొంత ధాన్యం మిగిలి ఉందని సమాధానం రాగా, “మిగిలి ఉన్న ధాన్యం పేదవాళ్ళకు పంచిపెట్టనంతవరకు నేను ఇంట్లోకి అడుగుపెట్టలేను” అని చెప్పారు. రాత్రంతా మస్జిద్‌లోనే ఉండిపోయారు. మరునాడు ధాన్యాన్ని పంచిపెట్టిన తరువాత ఇంట్లో ప్రవేశించారు.

# ప్రవక్త (స) గారి ప్రవచనాలు

ఆయన (స) ముస్లిముల కొరకు నాలుగు విధులు నిర్ణయించారు – 1. నమాజ్, 2. రోజా (ఉపవాసం), 3. హజ్, 4. జకాత్. వీటిలో చివరి రెండు విధులను డబ్బు ఖర్చుపెట్టగల స్థితిపరులకే వర్తింపజేశారు.

ఆయన (స) ఒకే దేవడ్ని – కేవలం ఒకే దేవుడ్ని – సేవించమని బోధించారు. మానవులంతా సమానులేనని, వారందరి హక్కులు మానవత రీత్యా సమానమని వక్కాణించేవారు.

**ఆయన ఇంకా ఇలా బోధించారు :**

❖ చెడు పనులు చేసేవాడిని నమాజ్ కూడా రక్షించలేదు. మీకు శిక్ష లభించినా, బహుమానం ప్రాప్తమయినా అది మీ నడవడిక పైనే ఆధారపడి ఉంటుంది.

❖ ముస్లిములారా! మీరు మీ కోసం ఇష్టపడేదే ఇతరుల కొరకు కూడా ఇష్టపడండి. అప్పుడు మీ విశ్వాసం నిష్కల్మషమవుతుంది.

❖ ఏ వ్యక్తినయినా అవసరానికి ఆదుకోవటం జీవితాంతం దైవారాధన చేయడంతో సమానం.

❖ ఈమాన్ (విశ్వాసం) తరువాత అన్నిటికన్నా గొప్ప సత్కార్యం సృష్టితాలకు సుఖాన్ని చేకూర్చటం.

❖ పెద్దలను గౌరవించనివాడు, పిన్నలపట్ల వాత్సల్యంతో మెలగని వాడు నా అనుచరవర్గంలోని వాడు కాదు.

❖ పోట్లాడే మనిషి దేవుని దృష్టిలో అందరికన్నా అయిష్టమైనవాడు.

ఎవరయితే మనోవాంఛల్ని, నోటిని అదుపులో పెట్టుకుంటాడో అతనికి నేను స్వర్గం గురించి హామీనిస్తాను.

❖ మీ ఇరుగు పొరుగు వారు సహాయమడిగితే వారికి సాయపడండి. అప్పడిగితే అప్పివ్వండి. మీతో వారికేదన్నా పనిపడితే సహకరించండి. వ్యాధిగ్రస్తులైతే వారిని పరామర్శించండి. ఎవరయినా చనిపోతే కడసారి వీడ్కోలు ఇవ్వండి. ఎవరికయినా శుభం చేకూరితే, సంతోష సమయం వస్తే శుభాకాంక్షలు చెప్పండి. వారికి ఏదన్నా ఆపదవస్తే సానుభూతిని వ్యక్తపరచండి.

❖ నీవద్ద ఇతరత్రా ప్రపంచ సామగ్రి లేకపోతే పోనీ, ఏం ఫరవాలేదు. కాని నీ వద్ద ఇవి మాత్రం తప్పకుండా ఉండాలి. 1. సద్వర్తన, 2. నిజాయితీ తత్పరత, 3. సౌమనస్యత, 4. ధర్మ సమ్మతమయిన సంపాదన.

❖ సేవకుని తప్పులను రోజుకు 70 సార్లు క్షమించండి. అల్లాహ్ మీ సిరిసంపదలను, ముఖ సౌందర్యాలను చూడడు. ఆయన మీ ఆచరణలను, ఆత్మ సౌందర్యాన్ని చూస్తాడు.

❖ ప్రతి సత్కార్యం దానధర్మమే. సత్కార్యం వైపునకు ఎవరినయినా ప్రేరేపించడం కూడా దానమే. దారి తప్పిన వాడికి మార్గం చూపటం, అంధునికి సాయపడటం, దారిలో నుంచి రాళ్ళు రప్పలను, ముళ్ళ కంపలను ఏరివేయటం, దాహమయిన వారికి నీళ్లు త్రాపించటం – ఇవన్నీ దానధర్మాల జాబితాలోకే వస్తాయి.

❖ ముస్లిములారా! గుర్తుంచుకోండి, ఒండొకరిని గౌరవించటం తప్పనిసరి. పరుల సొమ్ముపై కన్నువేయడం హరాం (అధర్మం).

ఎవరి కర్మలను వాడు అనుభవిస్తాడు. (స్త్రీల పట్ల సతతం ఉత్తమంగా వ్యవహరించండి. ఎవరి హక్కునూ కాజేయకండి. ఎవరిపైనా ఎటువంటి అన్యాయానికీ ఒడిగట్టకండి.

- ❖ దేవుడు ఒక్కడే. ఆయనకు భాగస్వాములెవరూ లేరు. ఆయన సకల లోకాలకు అధిపతి. సమస్తం ఆయన అధీనమై ఉంది. ఆయన అత్యంత శక్తిమంతుడు.
- ❖ బజారు నుండి ఏ వస్తువు తెచ్చినా ముందు ఆడపిల్లకు ఇవ్వండి.
- ❖ అల్లాహ్‌కు భయపడే వ్యక్తి ప్రతీకారం తీర్చుకొనడు.
- ❖ పరులకు మనస్తాపం కలిగేలా సైగ చేయటం కూడా అధర్మమే.

---

*గమనిక : ఈ వ్యాసం రాయ్ సాహబ్ శ్రీ రఘునాథ్ సహాయ్, బి.ఎ. రచించినది. దేశ విభజనకు పూర్వం ఆయన "అంజుమన్ ఇత్తెహాద్ వ మజాహిబ్ (లాహోర్)" సంస్థకు అధ్యక్షులుగా ఉన్నారు. 1940లో ఆయన పంజాబ్ ఆర్ట్ ప్రెస్, ఔట్‌సైడ్ మోతీ దర్వాజా, లాహోరు నుండి ఒక గ్రంథాన్ని వెలువరించారు. 183 పేజీల ఈ గ్రంథంలో పదిమంది "మత ప్రబోధకుల స్థితిగతులు" పొందుపరచబడ్డాయి. వాటిలో ఒక అధ్యాయం పేరు "ఇస్లాం ప్రవక్త (సల్లల్లాహు అలైహి వ సల్లం). అధ్యాయం సొంతం నకలును ఇక్కడ పొందుపరచటం జరిగింది.*

# ఇస్లాం ప్రవక్త

ముస్లిం చరిత్రకారుల ప్రకారం ముహమ్మద్ (సఅసం) క్రీ॥శ॥ 571 ఏప్రిల్ 20వ తేదీన అరబ్బు ఎడారిలో జన్మించారు. ముహమ్మద్ అంటే "ఎంతో ప్రశంసించదగిన" అని భావం. నా దృష్టిలో ఆయన అరబ్బు పుత్రుల్లోకెల్లా గొప్ప మేధా సంపన్నత గల మనిషి, ఎర్రని ఇసుక నిండిన ఆ ఎడారిలో ఆయనకు పూర్వం, ఆయన అనంతరం ఉద్భవించిన కవులు, చక్రవర్తులందరికన్నా ఆయన ఉన్నత స్థానం కలిగి ఉండేవారు. ముహమ్మద్ (స) జన్మించే నాటికి అరేబియా ఒక ఎడారి మాత్రమే. అందులో ఏమీ ఉండేది కాదు. ఉత్త ఎడారి నుంచే ముహమ్మద్ (స) శక్తి, ఆయన యందలి ఆత్మబలం ఓ నూతన ప్రపంచాన్ని నిర్మించింది. క్రొత్త జీవితాన్ని, సరికొత్త సంస్కృతిని, అధునాతన నాగరికతను, ఆధునిక ప్రభుత్వాన్నీ సృజించింది. అది మొరాకో నుంచి ఇండీస్ వరకూ విస్తరించి ఉండేది. అది మూడు ఖండాల (ఆసియా, ఆఫ్రికా, ఐరోపా) భావాలు భావనలను, జీవితాలను ప్రభావితం చేసింది.

చారిత్రకమయిన మత సిద్ధాంతాలు, చరిత్ర సృష్టించిన మత ప్రవక్తను గురించి చర్చించడమే నా రచన ముఖ్యోద్దేశం. సర్ విలియం మ్యూర్ వంటి విమర్శకుడు కూడా ఖుర్ఆన్ గురించి తన అభిప్రాయం వ్యక్తపరుస్తూ ఇలా వ్రాశాడు : "పన్నెండు వందల సంవత్సరాలు గడచిపోయిన తరువాత కూడా లిపిలో ఎలాంటి మార్పు లేకుండా యధాస్థితిలో ఉన్న గ్రంథం ప్రపంచంలో ఖుర్ఆన్ తప్ప మరొకటి బహుశా లేదు. నేనయితే, ముహమ్మద్ (స) ఒక చారిత్రక వ్యక్తి అని కూడా అంటాను. ఆయన జీవితంలోని ప్రతి ఒక్క సంఘటన అత్యంత జాగ్రత్తగా

క్రోడీకరించబడింది. ఆఖరికి చిన్న చిన్న వివరాలు సయితం భావి తరాల కొరకు సురక్షితంగా ఉంచటం జరిగింది. ఆయన జీవితం, ఆయన సాధించిన ఘనకార్యాలు అగోచరాల పరదాలలో దాగి లేవు. ఆయన గురించి తెలుసుకోవడానికి ఎవరయినా పరిశోధనలకు ఉపక్రమించి, ఊక రాసులను పోతపోసి నిజానిజాల గింజలను వెతికి తీయవలసిన అవసరం ఏదీ లేదు.

రాజకీయ ఉద్దేశ్యాల వల్లగానీ, రాజకీయేతర కారణాల వల్లగాని కొంతమంది విమర్శకులు ఇస్లాంను వక్రీకరించి చూపేవారు. అయితే ఆ వ్రాతలకు కాలం చెల్లుతున్నందున కూడా నా పని ఎంతో తేలికయ్యింది. ప్రొఫెసర్ బ్యూవాన్ 'కేంబ్రిడ్జ్ మేడ్వెల్ హిస్టరీ"లో ఇలా వ్రాశాడు: "19వ శతాబ్దం ఆరంభానికి ముందు ఐరోపాలో ముహమ్మద్ మరియు ఇస్లాం గురించి అచ్చయిన పుస్తకాలు నేడు కలముల గారడీగానే పరిగణించబడుతున్నాయి. ఉదాహరణకు ఇస్లాం – ఖడ్గం అనే సిద్ధాంతం నేడు ఎక్కడా పరిగణనలోకి తీసుకోబడటం లేదు. ధర్మావలంబనలో బలాత్కారం లేదు అన్న ఇస్లాం నేడు అందరికీ విదితమే." విఖ్యాత చరిత్రకారుడు గిబ్బన్ ఏమని వ్రాశాడంటే, "అన్ని మతాలను ఖడ్గంతో అంతమొందించాలన్న ఒక నినాదాన్ని ముస్లింలు ఇచ్చినట్లు తప్పుడు ఆరోపణను వారిపైకి నెట్టివేశారు. అయితే అజ్ఞానంతో, దుర్బుద్ధితో చేసిన ఈ ఆరోపణ బూటకమని ఖుర్‌ఆన్ ద్వారా, ముస్లిం విజేతల చరిత్ర ద్వారా, ఇంకా ముస్లిం ప్రజల నడవడిక ద్వారా స్పష్టమయింది. వారు ఎల్లప్పుడూ సామాజికంగానూ, న్యాయశాసనాల రీత్యాను క్రైస్తవ ఆరాధన పట్ల సహన భావాన్ని ప్రదర్శించారు. పలు వ్యవహారాల్లో క్రైస్తవులతో

సమరసం చెందారు. ముహమ్మద్ (స) సాధించిన అద్భుత విజయం నైతిక బలంతోనే గాని కత్తిబలంతో కాదు."

## 2

ప్రాచీన కాలంలో అరబ్బులు ప్రతి చిన్న విషయానికి కలహించుకునేవారు. దృష్టాంతానికి ఒక తెగకు చెందిన ఒక ఒంటె మరో తెగకు చెందిన ఒంటెల మందలోకి వెళ్ళిపోయింది. ఈ చిన్న కారణంపై వారు 40 ఏళ్ళ దాకా పోట్లాడుకుంటూనే ఉన్నారు. ఇరు తెగలకు చెందిన 70 వేల మంది అంతమయ్యారు. ఒక దశలో రెండు తెగలకు చెందిన వంశపరంపరే ఆగిపోతుందా అన్న అనుమానం కలిగింది. అటువంటి తగవులమారి అరబ్బులకు ఇస్లాం ప్రవక్త ఎంత చక్కగా తర్ఫీదు ఇచ్చారంటే, ఆఖరికి యుద్ధ మైదానంలో కూడా వేళకు నమాజ్ చేయాలన్న ఆదేశాన్ని వారు శిరసావహించారు.

శాంతి ఒప్పందం కోసం ఆయన (స) చేసిన ప్రయత్నాలన్నీ విఫలం కాగా గత్యంతరం లేక ఆయన యుద్ధ మైదానంలోకి అడుగుపెట్టవలసి వచ్చింది. ఆయన (స) గారి ఈ నిర్ణయంలోని ఉద్దేశం స్వీయ రక్షణ మాత్రమే. అయితే ఆయన యుద్ధ రంగంలోని క్రూర నియమాలన్నీ మార్చివేశారు. మొదటి యుద్ధం నుంచీ యావత్తు అరేబియా ఆయన ధ్వజం క్రిందికి వచ్చేవరకూ - యుద్ధాలన్నింటిలో మరణించిన వారి సంఖ్య మొత్తం మీద కొన్ని వందలకు మించలేదు. అరబ్బు క్రూరులకు ఆయన (స) నమాజ్ నేర్పారు. నమాజ్ కేవలం వ్యక్తిగత స్థాయిలో గాక సామూహిక స్థాయిలోనూ తమ ప్రభువు సన్నిధిలో మోకరిల్లాలని ఉపదేశించారాయన. ఆరాధనా వేళ ఆసన్నమవగానే

(ఈ ఆరాధన ప్రతి రోజూ ఐదు పూటలు సలపవలసి ఉంటుంది). సామూహికంగా దాన్ని పాటించక తప్పదు, కనీసం దాన్ని వాయిదా వేయడానికి కూడా వీల్లేదు. సైనికుల్లో కొంతమంది ప్రత్యర్థి సైన్యాన్ని ఎదుర్కొంటూ ఉంటే మరికొందరి శిరస్సులు వారి స్వామి సన్నిధిలో వంగి ఉంటాయి. వారు ఆరాధన చేశాక, రెండవ దళం వచ్చి నమాజ్‌లో నిమగ్నమవుతుంది. అప్పటి వరకు మొదటి పటాలం శత్రువులను ఎదుర్కొంటూ ఉంటుంది.

ఎటుచూసినా అమానుషత్వం తాండవమాడే రోజుల్లో సయితం యుద్ధరంగంలో మానవతా విలువలు జారీ చేయటం జరిగింది. (అమానతు) అప్పగింతలో ద్రోహబుద్ధికి ఒడిగట్టరాదని, మోసం చేయరాదని, వాగ్దానాన్ని భంగపరచరాదని కఠినంగా ఆదేశించబడింది. కాళ్ళు చేతులు నరకరాదని, స్త్రీలు, పిల్లలు, వృద్ధులను హతమార్చరాదని, పండ్లున్న వృక్షాలను నరకరాదని, ఆరాధనాలయాల్లో, ఆరాధన చేసుకునే వారిపై అక్రమాలు జరపరాదని ఖచ్చితంగా ఆజ్ఞాపించబడింది. స్వయంగా మహాప్రవక్త (స) తన బద్ధ విరోధుల పట్ల అవలంబించిన వైఖరి ఆదర్శప్రాయమైంది. మక్కా విజయంతో పూర్తి అధికారం ఆయన హస్తగతమైంది. ఒకప్పుడు తన సందేశాన్ని వినడానికి నిరాకరించిన నగరం ఇప్పుడు తన పాదాక్రాంతమైంది. తనను, తన ప్రియ సహచరులను చిత్రహింసలు పెట్టిన జనులు తన ఎదుట నిలబడి ఉన్నారు. తనను, తన అనుచరులను నగరం విడిచిపెట్టక తప్పని నికృష్టపు స్థితిని సృష్టించిన వారు అక్కడ ఉన్నారు. ఆఖరికి స్వదేశం విడిచి వెళ్ళినప్పటికీ ప్రశాంతంగా ఉండనివ్వకుండా అడుగడుగునా కష్టాలు కల్పించిన వారు ఇప్పుడు చేజిక్కారు. ఆయన తలిస్తే మక్కావాసులు తనపై, తన వారిపై చేసిన జులుంకు ప్రతీకారం తీర్చుకునేవారు.

యుద్ధ నియమాలు కూడా అందుకు అభ్యంతరపెట్టేవి కావు. కాని ఆయన (స) వారి పట్ల వ్యవహరించిన తీరు ఎటువంటిది? ఆయన (స) హృదయం జాలి, కరుణ, ప్రేమ, మమతానురాగాలతో నిండిపోయింది." ఈ రోజు మీపై ఎలాంటి ఆరోపణా లేదు. నేడు మీరంతా స్వతంత్రులు" అని ప్రకటించారు.

ఆత్మ రక్షణార్థమయినా సరే ఎందుకు ఆయన యుద్ధం చేయవలసి వచ్చిందంటే మానవతలో ఐక్యత అవసరమని ఆయన గుర్తించారు. ఈ సదా శయం నెరవేరినంతనే బద్ధ శత్రువులను సయితం మన్నించి వదిలేశారు. తన పినతండ్రి హమ్జా (రజి)ని హతమార్చి, మృతదేహాన్ని చీల్చివేసిన వారు కూడా ఆయన (సఅసం) దయాదాక్షిణ్యాల ద్వారా లబ్ధి పొందారు.

ఆయన ప్రబోధించని సార్వజనీన ప్రేమ, సర్వ మానవ సమానతా సూత్రం మానవ సమాజ పురోభివృద్ధిలో ప్రముఖ స్థానం కలిగి ఉన్నాయి. పెద్ద పెద్ద మతాలన్నీ ఇలాంటి నియమాలను ప్రబోధించిన విషయం వాస్తవమే. అయితే ఇస్లాం ప్రవక్త (సఅసం) ఈ సిద్ధాంతాన్ని క్రియాత్మకంగా నిరూపించారు. ప్రపంచ స్థాయిలో ప్రజా చైతన్యం పెల్లుబికినప్పుడు, జాతి వివక్ష సమూలంగా అంతమైననాడు మానవ ప్రేమకు సంబంధించిన ఒక బలమైన దృక్పథం ఉనికిలోకి వచ్చిననాడు ముహమ్మద్ (సఅసం) చాటిచెప్పిన మానవతా సమానతా సిద్ధాంతాల ప్రాముఖ్యం పూర్తిగా తెలిసివస్తుంది. ఇస్లాంలోని ఈ కోణంపై వ్యాఖ్యానిస్తూ సరోజినీ నాయుడు ఇలా అన్నారు : "ప్రజాస్వామ్యాన్ని ప్రచారం చేసి, దానికి క్రియాత్మక రూపం వొసగిన మతం ఇస్లాం. ఎందుకంటే మస్జిదులలో ప్రతిధ్వనించే అజాన్ పిలుపుపై నమాజీలంతా ఒకచోట చేరగా రోజూ ఐదుపూటలా ప్రజాస్వామ్యానికి ప్రతిష్ఠాపన జరుగుతుంది.

ఒక సామాన్య మనిషి, ఒక రాజు – ఇద్దరూ ఒకే పంక్తిలో చేరి వంగుతారు. "దేవుడే గొప్పవాడు" అని పలుకుతారు. భారత కోకిలగా కొనియాడబడిన ఆ ప్రసిద్ధ కవయిత్రి ఇంకా ఇలా అన్నారు : "మౌలికంగా మానవులు అన్నదమ్ములని నొక్కిపలికే ఇస్లాంలోని అవిభాజ్యమయిన ఏకత్వాన్ని (తౌహీద్) చూసి నేను ఆశ్చర్య చకితురాలినవుతాను. మీరు ఒక ఈజిప్షియనును, ఒక అల్జీరియనును, ఒక భారతీయుడిని, ఒక టర్కిష్‌ని లండన్‌లో కలుసుకుంటే మీకు కనిపించే వ్యత్యాసం ఒక్కటే – ఒకరి పుట్టుక ఈజిప్టులోనయితే ఇంకొకరి పుట్టుక భారతదేశంలోనని."

గాంధీజీ అనితర సాధ్యమయిన రీతిలో ఇలా వ్రాశారు : "ఇస్లాం ఆవిర్భావం వల్ల దక్షిణాఫ్రికా ప్రజలు భయపడిపోతున్నారని ఎవరో అన్నారు. స్పెయిన్‌కు నాగరికత నొసగిన ఇస్లాం, వెలుగు జ్యోతిని మొరాకో వరకూ తీసుకుపోయిన ఇస్లాం, ప్రపంచానికి ప్రేమ సందేశాన్ని అందించిన ఇస్లాంకు ఆఫ్రికా ప్రజలు భయపడుతున్నారు! అవును దక్షిణాఫ్రికాకు చెందిన యూరోపియన్లు ఇస్లాం ఆవిర్భావంతో భయపడాల్సిందే! ఎందుకంటే, ఇస్లాం గనక వస్తే అది తెల్లవారు – నల్లవారు సమానులేనని ప్రకటిస్తుంది. దానిపట్ల వారు భయపడాల్సిందే మరి, ప్రేమానురాగం ఒక అపరాధమైతే, విభిన్న జాతుల్లో సమానతా భావం భయపడదగ్గ విషయమే అయితే వారు భయపడటం సమంజసమే."

ప్రతీ ఏటా హజ్ వసంతం సందర్భంగా జాతి రంగు, హోదా – ఇత్యాది వ్యత్యాసాలను, నిమ్నోన్నతలను సమానం చేసివేసే అంతర్జాతీయ ప్రదర్శనను, విశ్వజనీన సమ్మేళనాన్ని ప్రపంచం తిలకిస్తుంది. ఒక్క యూరోపియన్లేకాదు, ఆఫ్రికన్లు, ఈరానీయులు,

భారతీయులు, చైనీయులు – అందరూ ఒక దైవకుటుంబపు సభ్యుల్లా మక్కాలో కలుసుకుంటారు. అంతేకాదు, అందరూ ఒకే విధమయిన వస్త్రాలను ధరించి ఉంటారు. ప్రతి ఒక్కరూ రెండు తెల్లని గుడ్డలు చుట్టుకుని ఉంటారు. ఒక గుడ్డ నడుంకు చుట్టబడి ఉంటుంది. మరొకటి భుజంపై. తలపై ఏమీ ఉండదు. ఎలాంటి ఆర్భాటం ఉండదు. వారి నోట ఒకే నినాదం వినబడుతూ ఉంటుంది : "నేను హాజరయ్యాను. ప్రభూ! నేను హాజరయ్యాను. నువ్వు ఏకేశ్వరుడవు, నీకు సహవర్తులెవరూ లేరు. రాజ్యాధికారం నీది మాత్రమే." ఆ విధంగా అధికులు – అధములు అనే వ్యత్యాసానికి అక్కడ తావు లేకుండా పోయింది. కాబట్టి ప్రతీ హజ్ యాత్రీకుడు (హాజీ) ఇస్లాం ఒక అంతర్జాతీయ ప్రాముఖ్యత గల ధర్మం అన్న స్ఫూర్తితో తన స్వస్థలానికి వాపసు అవుతాడు. ప్రొఫెసర్ హర్ గురూజీ మాటల్లో, ఇస్లాం ప్రవక్త రూపొందించిన ఆ మహా సమ్మేళనం మానవ ప్రేమ మరియు జాతుల ఐక్యతా సూత్రాలను ఇచ్చిన అంతర్జాతీయ స్థాయి ఒరవడి ఇతర జాతులకు వెలుగునిస్తూనే ఉంటుంది. ప్రపంచంలోని ఏ జాతి కూడా జాతుల ఏకీకరణకు సంబంధించి ఇంత మహత్పూర్వమయిన దృష్టాంతాన్ని చూపలేదు.

ఇస్లాం ప్రవక్త ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఉత్తమ రూపంలో నెలకొల్పారు. ఖలీఫా హజ్రత్ ఉమర్ (రజి), ఖలీఫా హజ్రత్ అలీ (రజి) (ఈయన ప్రవక్తగారి అల్లుడు కూడా), ఖలీఫా మామూన్ కుమారుడైన ఖలీఫా మన్సూర్ అబ్బాసీ, మరితర ఖలీఫాలు, ఇస్లామీయ ప్రభుత్వాధికారులెందరో ఇస్లామీయ న్యాయస్థానాలలో సామాన్య మనిషిలా హాజరయ్యారు. నల్ల నీగ్రోల పట్ల నాగరీకులయిన తెల్ల జాతి వారి వ్యవహరణ ఎటువంటిదో నేటికీ మనం చూస్తూనే ఉన్నాము. 1400 ఏళ్ళ క్రితం – ఇస్లాం ప్రవక్త కాలంలో – ఉన్న నీగ్రో బానిస బిలాల్

(రజి) గురించి కాస్త ఆలోచించండి. ఇస్లాం ప్రారంభకాలంలో నమాజ్‌కై పిలుపు ఇచ్చే పని ఎంతో గౌరవ ప్రదమయిన పనిగా పరిగణించబడేది. కాగా, గౌరవప్రదమయిన ఆ బాధ్యత హజ్రత్ బిలాల్ (రజి)గారికి అప్పజెప్పబడింది. మక్కాను జయించిన శుభ సందర్భంగా నమాజ్ కోసం అజాన్ ఇవ్వమని మహాప్రవక్త (సఅసం) బిలాల్‌ను కోరారు. ఈ నల్లని బానిస, ఇస్లామీయ జగత్తులోకెల్లా అత్యంత ఉన్నతమయిన, పవిత్రమయిన స్థలంగా భావించబడే కాబా కప్పుపై నిలబడి తన నల్లని పెదాలతో అజాన్ పలుకులు ఆలాపించారు. అహంకారం మూర్తీభవించిన కొందరు అరబ్బులు ఆ సమయంలో బాధతో మూలుగుతూ, "ఓహ్! ఈ నల్ల బానిస. వీడు ఈనాడు పవిత్ర కాబా కప్పుపై నిలబడి అజాన్ ఇచ్చే స్థాయికి ఎదిగాడు!" అని చెప్పుకున్నారు.

అహంకారం ఈర్ష్యా ద్వేషాలను నిర్మూలించాలని ఇస్లాం ప్రవక్త అభిలషించేవారు. అందుకే ఆయన (సఅసం) తన ప్రసంగంలో ఇలా వక్కాణించారు : "సకల స్తోత్రాలు, కృతజ్ఞతలు అల్లాహ్ కొరకే. ఆయన మనకు అజ్ఞాన కాలం నాటి అహంకారం, చెడుల నుండి విముక్తం చేశాడు. ప్రజలారా! గుర్తుంచుకోండి. మానవులంతా రెండు వర్గాలుగా విభజించబడి ఉన్నారు. సద్వర్తనులు, దైవభీతిపరులు దైవ సన్నిధిలో ఆదరణీయులు, దుర్వర్తనులు, కఠిన మనస్కులు దైవ సమక్షంలో నీచులు, అల్పులుగా చూడబడతారు. మానవులంతా ఆదం బిడ్డలే. ఆదం మట్టితో పుట్టించబడ్డారు." ఈ విషయమే ఖుర్ఆన్‌లో ఇలా చెప్పబడింది : "ప్రజలారా! మేము మిమ్మల్ని ఒకే పురుషుడు మరియు ఒకే స్త్రీ ద్వారా పుట్టించాము. ఇంకా మిమ్మల్ని వివిధ జాతులుగా, వంశాలుగా చేశాము. తద్వారా మీరు పరస్పరం గుర్తించాలని. నిశ్చయంగా మీలో అల్లాహ్‌కు

ఎక్కువగా భయపడేవాడే ఆయన సమక్షంలో గౌరవనీయుడు. అల్లాహ్ బగా ఎరిగినవాడు, జాగరూకుడూను." (అల్ హుజ్రాత్)

ఇస్లాం ప్రవక్త తెచ్చిన విప్లవం వల్ల అరబ్బులలో ఎంత గొప్ప మార్పు వచ్చిందంటే, తమను పదహారణాలా అరబ్బులని భావించుకునే వారు, ఉన్నత వంశీయులమని తలపోసేవారు సయితం తమ ఆడబిడ్డలను నీగ్రో బానిసలకిచ్చి పెండ్లి చేయటానికి ముందుకు వచ్చారు. ఉమర్ ఫారూఖ్‌గా వినుతికెక్కిన ఇస్లాం రెండవ ఖలీఫా ఆ నీగ్రోను చూడగానే గౌరవార్థం లేచి నిలబడి, "ఇదిగో మా గురువు విచ్చేశారు. మా నాయకులు విచ్చేశారు" అంటూ సాదరంగా ఆహ్వానించేవారు. ఖుర్‌ఆన్ మరియు మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం) ద్వారా అరబ్బులలో వచ్చిన విప్లవం ఎంత అద్భుతమైనది! అందులోనూ అహంకారాన్ని, అందరికన్నా అధికంగా జీర్ణించుకున్న అరబ్బులలో వచ్చిన పరివర్తన ఎంత గొప్పది! బహుశా ఈ కారణంగానేనేమో! ప్రఖ్యాత జర్మన్ విద్వాంసుడు, కవి అయిన "గెటే" దివ్య ఖుర్‌ఆన్‌పై తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, "ఈ గ్రంథం అన్ని కాలాల్లోనూ అన్నిటికన్నా ఎక్కువ ప్రభావవంతమయిన గ్రంథంగా మిగిలి ఉంటుంది" అన్నాడు. "ఇంగ్లండునే కాదు, యావత్తు ఐరోపాను రాగల నూరేళ్ళలోపు ఏలే సమర్థత, దక్షత ఏ మతానికయినా ఉందీ అంటే అది ఇస్లాం మాత్రమే" అని బెర్నార్డ్ షా చెప్పాడంటే ఈ కారణంగానే చెప్పి ఉంటాడు.

ఇస్లాంలోని ఈ ప్రజాస్వామిక స్ఫూర్తే స్త్రీ ని పురుషుల గులామీ నుండి బయటకు తీసుకువచ్చింది. సర్ చార్లెస్ ఆర్చీబాల్డ్ హెమెల్టన్ ఇలా నుడివాడు : "పుట్టుక రీత్యా మానవుడు దోష రహితుడని ఇస్లాం చెబుతోంది. స్త్రీ పురుషులిద్దరూ ఒకే ప్రాణి నుండి పుట్టించబడ్డారని, వారిద్దరిలోనూ ఒకే విధమైన ప్రాణం ఉందని, మానసికంగానూ,

ఆధ్యాత్మికంగాను, నైతికంగానూ ఇద్దరూ ఒకే విధమయిన సామర్థ్యం కలిగి ఉన్నారని కూడా అది తెలియజేస్తోంది". కత్తిని ఝుళిపించగల వాడే, బరిసెను ఉపయోగించగలవాడే వారసత్వానికి హక్కుదారుడన్న తిరుగులేని సంప్రదాయం చాలా కాలంగా అరబ్బుల్లో నడుస్తూ వచ్చేది. అయితే ఇస్లాం కోమలాంగి పట్ల కారుణ్యంగా ఆవిర్భవించింది. వారు తమ సంరక్షకుల వారసత్వంలో భాగస్థురాలు కాగలరని చెప్పి వారి హక్కును వారికి ఇప్పించింది. స్త్రీ ని ఆస్తికి యజమానురాలుగా కూడా ఏనాడో ప్రకటించింది. ఈ నిర్ణయం జరిగిన 12 శతాబ్దాల తర్వాత – క్రీ॥శ॥ 1881లో – ప్రజాస్వామ్యానికి పుట్టినిల్లుగా భావించబడే ఇంగ్లండులో ఇస్లాం యొక్క ఈ ప్రబోధనను అవలంబించటం జరిగింది. అప్పుడు అక్కడ "వివాహిత స్త్రీ ల చట్టం" (The Married Women's Act) పేరుతో ఒక చట్టం ఆమోదించారు తెల్లదొరలు. అయితే శతాబ్దాలకు పూర్వమే ఇస్లాం ప్రవక్త "స్త్రీలు పురుషులలో సగ భాగం. ఎట్టి స్థితిలోనూ స్త్రీల హక్కులు ఆదరించదగ్గవే" అని ప్రకటన గావించారు. "స్త్రీలకు వొసగబడిన హక్కు వారికి లభిస్తూ ఉండేలా చూడండి" అని కూడా తాకీదు చేశారు.

## 3

ఇస్లాం రాజకీయ, ఆర్థిక వ్యవస్థలతో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండదు. అయితే అది పరోక్షంగా – రాజకీయ, ఆర్థిక వ్యవహారాలు మానవుని నీతి నడవడికలపై ప్రభావం చూపినంత వరకు – ఆర్థిక జీవితానికై కొన్ని ముఖ్యమయిన సూత్రాలను నిర్ధారిస్తుంది. ప్రొఫెసర్ మేసినన్ మాటల్లో ఇస్లాం అతిశయోక్తులతో కూడిన రెండు తీవ్రవాదాలకు నడుమ "సమతూకానికి" ప్రాధాన్యతనిస్తుంది. ఎల్లప్పుడూ అది, సంస్కృతీ

నాగరికతలకు ఆయు:పట్టు అయిన శీల నిర్మాణం గురించి నొక్కి చెబుతుంది. దాని పూచీ కొన్ని మౌలిక ఆదేశాలతో ముడివడి ఉంది – దాని వారసత్వపు చట్టం, జకాత్ వ్యవస్థ, అనివార్య వ్యవస్థ, ఆర్థిక రంగంలో సంఘ వ్యతిరేక పద్ధతులన్నింటినీ చట్టవిరుద్ధంగా ఖరారు చేయటం – ఉదాహరణకు వడ్డీ, జట్టీ, అక్రమ ఆదాయం, మార్కెట్టులోని వస్తు సామాగ్రినంతటినీ కొనివేయటం, అక్రమ నిల్వలు, ధరలు పెంచే ఉద్దేశ్యంతో కృత్రిమ కొరతను సృష్టించటం, అలాగే జూదం – ఇవన్నీ చట్ట విరుద్ధమైనవి. దీనికి భిన్నంగా విద్యాలయాలకు, ప్రార్థనాలయాలకు, ఆసుపత్రులకు, బావుల త్రవ్వకానికి, అనాథాశ్రమాలకు విరాళాలివ్వటం గొప్ప సత్కార్యంగా ఖరారు చేయబడింది. ఇస్లాం ప్రవక్త ప్రబోధనానుసారమే తొట్టతొలిసారిగా అనాథాశ్రమాలు స్థాపించబడ్డాయని చెప్పబడుతోంది. ఆ విధంగా ప్రపంచం అనాథాశ్రమాల దృష్ట్యా ఇస్లాం ప్రకవ్త చేసిన మహోపకారానికి రుణపడి ఉంది. ప్రవక్త గారు స్వయాన ఒక అనాథ అన్న విషయం ఇక్కడ గమనార్హం. ముహమ్మద్ (స) గురించి కార్లయిల్ ఇలా అంటాడు : "ఈ సుగుణాలన్నీ, మానవ నైజం వాంఛించేవే. పారిశుద్ధ్యం, సమానతా భావం ఈ ఎడారి పుత్రుని హృదయంలో నిండుగా ఉన్న కారణంగా విస్పష్టమయ్యాయి."

ఒక మహా మనీషిని పరీక్షించదలిస్తే అతన్ని మూడు కోణాల నుంచి చూడాలని ఒక చరిత్రకారుడు నుడివాడు. అతను తన సమకాలికుల దృష్టిలో నిజంగానే ఉన్నత నైతికత గలవాడేనా? ఆ వ్యక్తి నిజంగానే తన కాలపు ప్రమాణాలకు మించిపోయి ఉన్నత స్థాయిలో ఉండేవాడా? ఆ వ్యక్తి తన తరువాత ఉండబోయే ప్రపంచం కోసం ఏదన్నా శాశ్వతమయిన ఆస్తిని వదిలివెళ్ళాడా? ఈ ప్రశ్నలకు అవునని

సమాధానం లభిస్తే ఆ వ్యక్తి మహామనీషి అనటంలో సందేహం లేదు. ఇస్లాం ప్రవక్త ముహమ్మద్ (సఅసం) ఈ మూడు విషయాల దృష్ట్యా కూడా ఉన్నత స్థానంలో ఉన్నారు. చివరి రెండు విషయాల గురించి వెనుకటి పంక్తుల్లోనే చర్చించటం జరిగింది.

ఇక మొదటి విషయానికొస్తే సమకాలీకులు ఇస్లాం ప్రకవ్త (స) ను నిజంగానే ఉత్తమ నైతికతకు మచ్చుతునకగా అంగీకరించారు. ముహమ్మద్ సమకాలికులు - వారు ఆయనకు మిత్రులయినా శత్రువులయినా - అందరూ ఆయనలోని పరిశుద్ధ గుణాలను, మచ్చలేని నిజాయితీ తత్పరతను అసామాన్యమయిన మంచిని జీవితపు రంగాలన్నిటినీ ఆవరించి ఉన్న ఆయనలోని చిత్తశుద్ధినీ, అప్పగింత (అమానతు)లో ఆయనగారి నిజాయితీని ఒప్పుకున్నట్టు చారిత్రక దస్తావేజులు చూపుతున్నాయి. మహాప్రవక్త (స) సందేశాన్ని విశ్వసించని యూదులు సహితం వ్యక్తిగతంగా ఆయనగారి నైతిక ప్రమాణాలను గుర్తించి గౌరవించేవరు. ఆయన సందేశాన్ని త్రోసిపుచ్చే వారు కూడా, "ఓ ముహమ్మద్! మేము మిమ్మల్ని అసత్యవాది అని అనటం లేదు. మీకు గ్రంథాన్ని, సందేశాన్ని ఒసగిన వానినే మేము త్రోసిపుచ్చుతున్నాము" అని అనేవారు. ఆయనపై ఏదో వస్తువు యొక్క "నీడ" పడిందని వారు అనుమానించేవారు. వాళ్ళు ఆయనగారి చికిత్స కోసం ఎంతో తీవ్ర వైఖరిని కూడా అవలంబించారు. అయితే వారిలోని శ్రేష్ఠులు, ఆయనపై ఒక జ్యోతి అవతరించిందని గ్రహించి, ఆ జ్యోతిని పొందటానికి ముందుకు వచ్చారు. ఇస్లాం ప్రవక్త (స) జీవిత చరిత్రలో గమనార్హమయిన మరో విషయం ఏమిటంటే; ఆయన సమీప బంధువులు, పినతండ్రుల కుమారులు, ఆయన్ని దగ్గరి నుంచి గమనించిన స్నేహితులు - అందరూ

ఆయన సందేశ ప్రభావానికి లోనయినవారే. అప్పటి బుద్ధిమంతులు, విజ్ఞులు, మేధావులు, ఆయన వ్యక్తిగత జీవితాన్ని ఎంతో దగ్గరి నుంచి చూసిన స్త్రీ పురుషులు ఆయన (స)లో ఏ చిన్న లోపాన్నిగాని, ద్రోహ మనస్తత్వాన్ని గాని, ప్రాపంచిక లాలసను గాని, విశ్వాస హీనతను గాని చూసి ఉంటే ఆధ్యాత్మికంగా, నైతికంగా, సామాజికంగా విప్లవం తీసుకురావాలన్న ప్రవక్తగారి పథకం విఫలమైపోయేది. ఆయన (స) వ్యూహాత్మక కట్టడమంతా ఒక్కసారే కూలిపోయేది. కాని అలా జరగలేదు. ఆయన్ని విశ్వసించే వారు ఎన్నడూ ఆయన్ని రవ్వంతగా శంకించలేదు సరికదా, వారు ఆయన్ని తమ నాయకునిగా మార్గదర్శకునిగా గౌరవించారు. తమ జీవిత సారథిగా విశ్వసించారు. ఆయన కోసం వారంతా కష్టాలను ఆహ్వానించారు. ఆకలి బాధకు ఓర్చుకున్నారు. చిత్రహింసలు పెట్టినా, సంఘ బహిష్కరణ చేసినా, ఆయన పట్ల వారికి గల విశ్వాసం చెక్కుచెదరలేదు. ప్రవక్త యెడల వారిలో ఉన్న విధేయత, గౌరవభావం ఏమాత్రం సన్నగిల్లలేదు. వారు గనక తమ నాయకునిలో ఏ కాస్తంత లోపమయినా చూసి ఉంటే ఇదంతా సాధ్యమయ్యేదా?

ఇస్లాం యొక్క తొల్దొలి విశ్వాసుల (మోమిన్ల) చరిత్రను అధ్యయనం చేస్తే, నిర్దోషులైన ఆ స్త్రీ పురుషులపై జరిగిన దౌర్జన్యాన్ని తెలుసుకుని గుండె ద్రవిస్తుంది. సుమయ్యా లాంటి అమాయక అతివను బల్లెంతో పొడిచి ముక్కలు చేశారు. ఖబ్బాబ్ బిన్ అరత్‌ను కాలే బొగ్గుపై పరుండబెట్టారు. అంతటితో ఆగారా? లేదు. కదలకుండా ఉండాలని ఆయన రొమ్ముపై కాలు పెట్టి త్రొక్కారు ఆ కిరాతకులు. తత్కారణంగా ఆయన చర్మం కాలి లోపలి క్రొవ్వు కరిగిపోయింది. ఖబ్బాబ్ బిన్ అదీని అమానుషంగా శరీరంలోని ఒక భాగాన్ని కోసివేసి మాంసాన్ని తరిగి తరిగి మరీ వధించటం జరిగింది. ఈ చిత్రవధ జరుగుతున్న సమయంలో

ఆ ముష్కరులు ఆయన్ని “నీ స్థానంలో ముహమ్మద్ ఉంటే అప్పుడెలా ఉంటుందంటావ్?” అని అడిగారు. అంతటి బాధాకర తరుణంలో కూడా, ముహమ్మద్ (స)ను రక్షించుకోవటానికి తన కుటుంబాన్నంతటినీ పణంగా ఒడ్డగలనని సమాధానమిచ్చారు ఆ ధన్యజీవి. రాతిగుండెలను సయితం కరిగించే ఇలాంటి సంఘటనల్ని డజన్లకొద్దీ చెప్పుకోవచ్చు. అయితే ఈ సంఘటనలవల్ల స్పష్టమయ్యేదేమిటి? ఇలా ఎందుకు జరిగింది? ఇస్లాంను స్వీకరించిన ఈ అభిమానధనులు తమ విశ్వాసాన్ని ముహమ్మద్ (సఅసం) అధీనం చేయటమేగాక, తమ శరీరాలను, తమ హృదయాలను, తమ ప్రాణాలను సర్వస్వాన్ని ఆయనపై అర్పించారెందుకనీ? ప్రవక్తగారు తమ సందేశం విషయంలో చిత్తశుద్ధి, సంకల్పశుద్ధి గలవారనడానికి ఆయన శిష్యగణం చేసిన ఈ మహత్తర త్యాగాలు తార్కాణం కాదా?

అదీగాక ప్రవక్తగారి ఆ తొల్దొలి సహచరులు మామూలు స్థాయికి చెందినవారు కారు. ప్రారంభకాలం నుండే మక్కాలోని నవనీతమంతా ఆయన (సఅసం) చుట్టూ చేరింది. తరచిచూస్తే వారంతా అధికారానికి, హోదాలకు యోగ్యులని, సంస్కృతీ నాగరికతలకు యజమానులని అర్థమవుతుంది. వారిలో ప్రవక్త అంతర్బాహ్య జీవితాన్ని జాగ్రత్తగా పరికించిన బంధువులు కూడా ఉన్నారు. ప్రవక్త (స) అనంతరం ధర్మ ఖలీఫాలుగా వినుతికెక్కి గొప్ప పరిపాలకులని నిరూపించుకున్న నలుగురు ఖలీఫాలు కూడా తొలి రోజుల్లో విశ్వసించి సహచర గణంలో చేరినవారే. ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా, ముహమ్మద్ (సఅసం) గురించి అభిప్రాయపడుతూ ఇలా అంది : “ప్రవక్తలు మత సంస్కర్తలందరికన్నా ముహమ్మద్ (సఅసం) ఎక్కువ విజయం సాధించారు.” అయితే ఈ విజయం ఏదో కాకతాళీయంగా వరించినది కాదు. ఇదేదో అనూహ్య

మయిన సంఘటన కాదు. సమకాలీకులు ఇస్లాం ప్రవక్తను నైతిక విప్లవ ధ్వజవాహకునిగా గుర్తించటం వల్లనే, ఉన్నత నైతికతకు ఆయన ప్రతీక అని అంగీకరించటం వల్లనే ఆ విజయం సాధ్యమయ్యింది. అన్ని విధాలా అందరినీ ప్రభావితం చేసే ఆయన వ్యక్తిత్వం మూలంగానే ఆయనగారు సాధించిన విజయం సర్వదా ప్రశంసనీయం కాగలిగింది.

## 4

ముహమ్మద్ (స) వ్యక్తిత్వం గురించి సంపూర్ణమయిన ధృవీకరణలు తెలుసుకోవటం చాలా కష్టం. నేనయితే దానికి సంబంధించిన కొన్ని మచ్చుతునకలనే గ్రహించగలుగుతాను. ఎన్ని సుందర దృశ్యాలు ఒకదాని తరువాత ఒకటి నాటకీయమయిన రీతిలో ముందుకు వచ్చాయి?! ముహమ్మద్ ప్రవక్త (స), ముహమ్మద్ (స) జనరల్, ముహమ్మద్ (స) రాజ్యాధికారి, ముహమ్మద్ (స) వాణిజ్యవేత్త, ముహమ్మద్ (స) ప్రచారకుడు, ముహమ్మద్ (స) తత్వవేత్త, ముహమ్మద్ (స) రాజకీయవేత్త, ముహమ్మద్ (స) మహాప్రవక్త, ముహమ్మద్ (స) నాయకుడు – ఇన్ని విధాలుగా, మానవ జీవితపు అన్ని విభాగాలలోనూ ఆయన (స) ఒక హీరోగా కానవస్తారు.

అనాథావస్థ దీనావస్థకు పరాకాష్ఠ లాంటిది. అయితే ప్రపంచంలో ఆయన జీవితం ఈ పరాకాష్ఠతోనే మొదలయింది. రాజ్యాధికారం భౌతిక శక్తికి పరాకాష్ఠ వంటిది. ఆయన జీవితం దీనిపై సమాప్తమయింది.

ఒక అనాథ బాలుడుగా పుట్టి, పీడిత శరణార్థిగా ఉద్యమించి యావత్తు జాతికి ఆధ్యాత్మికంగా, భౌతికంగా చక్రవర్తి అయ్యారు. జాతి

ఉజ్వల భవిష్యత్తుకు సోపానం వేశారు. ఈ బాటలో ఎదురయ్యే ప్రతిఘటనా ప్రోత్సాహాలను, కష్టసుఖాలను, వెలుగు నీడలను, ఎత్తుపల్లాలను అధిగమిస్తూ ప్రాపంచిక పరీక్షలో ఉత్తీర్ణులై జీవితపు అన్ని రంగాలలో ఆదర్శంగా నిలిచారు. ఆయన సాధించిన విజయాలు జీవితపు ఏ ఒక్క రంగంతోనో ముడివడినవి కావు – అవి సర్వతోముఖమైనవి. మానవ జీవిత సంబంధమయిన సమస్త విషయాలను అవి పరివేష్ఠించి ఉన్నాయి.

ఉదాహరణకు అంధకారం, అమానుషత్వాలలో కూరుకుపోయిన జాతిని బయటకు లాగి, దాన్ని పరిశుద్ధపరచటమే మానవీయత అనుకుంటే, యావజ్జాతి జీవితాలనే మార్చివేసి, దిగజారిన జాతిని సభ్యతా సంస్కృతుల వెలుగును ప్రసరించగలిగే స్థాయికి సముద్ధరించిన మహామనీషి మాత్రమే మాననీయుడుగా పిలువబడేందుకు అర్హుడు. సమాజంలో ఎప్పుడూ ద్వేషించుకునే శక్తులను సోదరభావం, శ్రేయోభిలాష ప్రాతిపదికలపై పరస్పరం ఐక్యం చేయటమే ఘనకార్యం అనుకుంటే ఎడారిలో పుట్టిన ప్రవక్తకే ఆ ఘనత దక్కాలి. మూఢ విశ్వాసాలు, తుచ్ఛమయిన భావాలు, హానికరమయిన అన్ని అలవాట్లకు ఆలవాలమయిన జాతిని సంస్కరించటమే గొప్పతనం అనుకుంటే ఇస్లాం ప్రవక్త లక్షలాది హృదయాల నుండి మూఢనమ్మకాలను పారద్రోలారు. లేనిపోని భయాందోళనలను తొలగించారు. ఉన్నత నీతి నడవడికల నిరూపణే కీర్తికి కలికితురాయి అని భావిస్తే ముహమ్మద్ (స) గారి మిత్రులు, శత్రువులు అందరూ ఆయన్ని "అమీన్" అనీ, "సాధిఖ్" అనీ బిరుదులు ఇచ్చారు. విజయమే గొప్పదనానికి ఆనవాలు అనుకుంటే ముహమ్మద్ గారు ఒక అనాథ, సగటు మానవుని స్థాయిని అధిగమించి రోము, ఈరాన్ సామ్రాజ్యాలకు ఏ విధంగానూ తీసిపోని అరబ్బు ద్వీపానికి

రారాజు అయ్యారు. ముహమ్మద్ ఎంత గొప్ప రాజ్యాన్ని స్థాపించారంటే, అది గతించిన 1400 ఏళ్ళుగా కొనసాగుతూనే వస్తోంది. ఒకవేళ అనుయాయులు తమ నాయకునికి ఇచ్చే గౌరవమర్యాదలే అతని ఘనతకు నికషోపలం అనుకుంటే మహాప్రవక్త (స) నామం నేటికీ ప్రపంచమంతటా కోట్లాది మంది జనులను మంత్రముగ్ధుల్ని చేస్తోంది.

ఆయన ఏథెన్స్, రోము, ఈరాన్, భారతదేశం లేక చైనాలో తత్వశాస్త్రం నేర్చుకోలేదు. కాని ఆయన మానవతకు అనంతమయిన, అనశ్వరమయిన గొప్ప యదార్థాలను ఎరుకపరచారు.

**THE RAREST PHENOMENON ON THE EARTH**

Unlettered himself, he could yet speak with an eloquence and fervour which moved men to tears of eastacy. Born an orphan and blessed with no worldly goods. He was loved by all. He had studied at no military academy; yet he could organise his forces against tremendous odds and gained victories through the moral forces which he marshalled. Gifted men with a genious for preaching are rare. Descartes included the Perfect preacher among the rarest kind in the world. Hitler in his MEIN KAMPF has expressed a similar view. He syas : “A Great Theorist is soldom a great leader. An agitator is far more likely to possess these qualities. He will always be a better leader. For, Leadership means ability to move masses of men. The talent to produce ideas has nothing in common with copacity for leadership.” But, the says : “The union of the theorist, organiser, and leader in one man is the rarest Phenomenon on this earth; therein consists greatness.” In the person of the Prophet of Islam the world has seen this rarest Phenomenon on the earth, walking in flesh and flood.

And more wonderful still is what the Reverened

Bosworth Smith remarks : “Head of the state as well as the Church, he was Caesar and Pope in one; but, he was Pope without the Pope’s claims and Caeser without the legious of Caesar, without a standing army, without a body guard, without a palace, without a fixed revenue. If ever any man had the right to say that he ruled by a right divine, it was Muhammad, for he had all power without its instruments and without its supporters. He cared not for the dressings of power. The simplicity of his private life was in keeping with his public life.”

ముహమ్మద్ (స) స్వయంగా నిరక్షరాసే. అయితే ఆయన ఎంత స్పష్టంగా, అనర్గళంగా ప్రసంగించేవారంటే దాని ప్రభావంతో శ్రోతలు అప్రయత్నంగానే ఏడ్చేవారు. ముహమ్మద్ అనాథగా, నిరుపేదగా పుట్టిన మాట నిజమే. అయినప్పటికీ అందరూ ఆయన్ని ప్రేమించేవారు. ఆయన ఏ సైనిక కళాశాలలోనూ చదువుకోలేదు. అయినా ఎన్నెన్నో విపత్కర పరిస్థితులను, సంక్షోభాలను అదుపులోకి తీసుకుని సైనికులను వ్యవస్థీకరించారాయన. తనకున్న నైతిక శక్తి యుక్తులతో, బుద్ధి కౌశల్యంతో యుద్ధాలు గెలిచారు. గుణనిధులయిన ఇలాంటి వారు బహు అరుదుగా ఉంటారు. అందునా – ఇతరులకు సయితం సందేశం ఇచ్చి ప్రభావితం చేయగల సామర్థ్యం ఎక్కడోగాని ఉండదు. పరిపూర్ణ సందేశకుడు, ప్రపంచంలోకెల్లా అరుదయినవాడు, ప్రాణులలో ఒక్కడే ఉన్నారని డెస్కార్ట్స్ అన్నాడు. హిట్లర్ కూడా తన రచన “నా పోరాటం”లో ఇలాంటి అభిప్రాయాన్నే వ్యక్తం చేశాడు. అతనిలా అన్నాడు : ఒక గొప్ప సిద్ధాంతాన్ని చేసినవాడే ఒక గొప్ప నాయకుడు కాగలడు. ఉద్యమ ప్రధానంగా నాయకుడైన వానిలో ఈ గుణాలు తక్కువే ఉంటాయి. ఇలాంటివాడు ఉత్తమ నాయకుడుగా రాణించటం సంభవమే. ఎందుకంటే నాయకత్వం కోసం ప్రజాబాహుళ్యాన్ని ఆకట్టుకుని వారిని ముందుకు నడిపించే

ప్రత్యేకత ఉండటం అవసరం. భావాలు భావనలను నూరిపోసే సామర్థ్యం వేరు. నాయకత్వపు దక్షత వేరు. ఇవి రెండూ కలసి ఉండలేవు. కాని ఇస్లాం ప్రవక్తలో ప్రపంచం ఎంతో అరుదయిన ఈ సుగుణాన్ని వాస్తవ రూపంలో తిలకించింది." ప్రొఫెసర్ బోస్‌వర్త్ స్మిత్ ఇంతకన్నా ఆశ్చర్యకరమయిన రీతిలో ఇలా అన్నాడు : "ఆయన రాజ్యానికి, చర్చీ (మతధర్మాలకు)కి కూడా అధిపతిగా ఉండేవారు. ఆయన ఒకే సమయంలో పోప్‌గాను, సీజర్‌గాను ఉండేవారు. అయితే ఆయన తనను తాను పోప్‌గా ప్రకటించుకోని పోప్‌గా ఉన్నారు. ఆయన ఎటువంటి సీజర్‌గా ఉన్నారంటే, ఆ సీజర్ వద్ద సైనిక పటాలం ఉండేది. ఆయన ఇంటి ముంగిట ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండే భద్రతా దళంగానీ, బాడీగార్డులు గాని ఉండేవారు కాదు. పన్నుల రూపేణ ఒక నిర్ణీత ఆదాయం కూడా ఆయనకు ముట్టేది కాదు. తాను దైవత్వపు హక్కు ద్వారా ప్రభుత్వం నడుపుతున్నానని దావా చేసే హక్కు ఎవరికయినా లభిస్తే అది ముహమ్మద్ (స) గారికే లభిస్తుంది. ఆయనకు సమస్త అధికారాలుండేవి. అయినా ఆయన ఎన్నడూ బలప్రదర్శనకు పూనుకోలేదు. నిరాడంబరత దృష్ట్యా ఆయన జీవితం ప్రైవేటుగానూ, పబ్లిక్‌గానూ ఒకే విధంగా ఉండేది."

మక్కా విజయం తర్వాత పది లక్షల చదరపు మైళ్ళకన్నా ఎక్కువ భూభాగమే ఆయన (స) పాదాక్రాంతమైంది. యావత్తు అరేబియా ద్వీపానికి సార్వభౌముడై ఉండి కూడా తన చెప్పులను తానే మరమ్మత్తు చేసుకునేవారు. తన ముతక దుస్తులను తానే సరిచేసుకునేవారు. గొఱ్ఱెలను కడిగేవారు. ఇల్లు ఊడ్చుకునేవారు. పొయ్యి రాజేసేవారు. తమ కుటుంబీకుల చిన్న చిన్న పనులు చేసి పెట్టేవారు. తన రాజధాని అయిన మదీనా తన చివరి రోజుల్లో సిరిసంపదలతో తులతూగింది. అయినా కలిమిలోనూ ఆ అరేబియా మహారాజు ఇంట్లో వారాల తరబడి పొయ్యి

వెలిగేది కాదు. ఆ సమయంలో ఖర్జూరపు పండ్లు తిని మంచినీరు త్రాగి సరిపుచ్చుకునే వారాయన. ఎన్నో రాత్రులు కుటుంబ సభ్యులంతా పస్తులుండేవారు. ఎందుకంటే రాత్రిపూట తిండి సమకూరేది కాదు. పగలంతా పరిశ్రమించిన తర్వాత కూడా ఆయన (స) మెత్తని పడకపై పండుకునేవారు కాదు. ఖర్జూరపు ఆకులతో నేయబడిన చాపపైనే శయనించేవరు. రాత్రివేళల్లో అధికభాగం దైవారాధనలో గడిపేవారు. తన సందేశ కార్యాన్ని పరిపూర్తి గావించమని కుమిలి కుమిలి ఏడుస్తూ తన స్వామి సన్నిధిలో వేడుకునేవారు. ఈ దు:ఖం వల్ల ఆయన ధ్వనిలో కూడా మార్పువచ్చేది. అది పొయ్యిపైనున్న దేగిషాలో ఏదో పదార్థం మరుగుతున్న ధ్వని పోలి ఉండేదని ఉల్లేఖనాల ద్వారా తెలుస్తోంది. ఆయన (స) పరమపదించిన రోజున ఆయన ఆస్తి ఆయన స్వగృహంలో కొన్ని నాణేల రూపంలో మాత్రం ఉంది. వాటిలో కొన్ని నాణేలు అప్పు తీర్చేందుకు ఇవ్వబడ్డాయి. మిగిలినవి, వారి ఇంటికి భిక్ష కోసం వచ్చిన ఫకీరులకు ఇవ్వబడ్డాయి. జీవిత పరిసమాప్తి జరిగినప్పుడు ఆయన ధరించి ఉన్న దుస్తులకు అతుకులు ఉన్నాయి. యావత్తు ప్రపంచానికి వెలుగునిచ్చిన ఆ ఇంట్లో ఆ రోజు చీకటి ఉండింది. ఎందుకంటే దీపం వెలిగించడానికి ఇంట్లో చమురు లేదాయె. పరిస్థితులు మారాయి. కాని అంతిమ దైవప్రవక్త మారలేదు. విజయకేతనం ఎగురవేసిన సమయం లోనయినా, పరాజయాన్ని చవిచూసిన తరుణంలోనయినా, రాజుగా ఉన్నప్పుడయినా, దయనీయ స్థితిలో ఉన్నప్పుడయినా, కలిమి ప్రాప్తించిన సమయంలోనయినా, లేమికి గురయినప్పుడయినా – ఆయన (స) ఒక్కలాగే ఉన్నారు. అన్ని అవస్థల్లోనూ ఆయన ఒకేవిధంగా మసలుకునేవారు. పరిశుద్ధుడయిన అల్లాహ్ విధానాలు, శాసనాలు ఏ విధంగానయితే మారకుండా ఉంటాయో అదేవిధంగా దైవప్రవక్తలు కూడా మారరు.

# 5

దేవుని మేలైన సృష్టితాలలో అమానతుదారుడైన మనిషి ఒకడని అంటారు. మహాప్రవక్త ముహమ్మద్ (స)లో ఈ అమానతుదారీకి మించి మరెన్నో సుగుణాలు ఉండేవి. మానవత్వం ఆయన అణువణువునూ పెనవేసుకుని ఉండేది. మానవమైత్రి, మానవ ప్రేమ ఆయన హృదయ వీణగా ఉండేవి. మానవాళికి సేవలు చేయాలన్నదే ఆయన మిషన్ ఉద్దేశ్యం. మానవుణ్ని సముద్ధరించడానికి, పరిశుద్ధపరచడానికి, జ్ఞాన సంపన్నునిగా చేయడానికి మరో మాటలో మనిషిని మానవునిగా మలచడానికి – ఆ మహామనీషి తహతహలాడారు. ఆయన భావాలు, భావనల్లో మాటలు, చేతలలో ఒకే విషయం ప్రస్ఫుటమవుతుండేది – అదే మానవోద్ధరణ. ఈ మహదాశయం కోసమే ఆయన జీవితమంతా అంకితమైంది.

ప్రదర్శనాబుద్ధి ఈయనలో లేశమయినా ఉండేది కాదు. అత్యంత నిస్వార్థపరులు. ఆయన తన కొరకు ఎంచుకున్న బిరుదులు ఎన్ని? రెండే రెండు. వాటిలో ఒకటి దైవదాసుడు, రెండవది దైవప్రవక్త. ముందు దాసుడు, ఆ తరువాతే ప్రవక్త. లోక కళ్యాణం కోరకు దేవుని తరఫున నియుక్తులయిన ప్రవక్తల లాంటి ప్రవక్తే ఆయన కూడా. ఆయా ప్రవక్తలలో మనకు కొందరి గురించి తెలుసు, కొందరి గురించి తెలియదు. ఈ వాస్తవాలను ఎవరయినా విశ్వసించకపోతే అతడింకా ముస్లింగా మిగలడు. ఇది ఈమాన్ (విశ్వాసం)లోని ఒక భాగం. ఒక యూరోపియన్ రచయిత ఇలా వ్రాస్తున్నాడు : "తన కాలపు స్థితిగతులను, తన అనుచరులకు తనపై ఉన్న భక్తీ విశ్వాసాలను చూసి కూడా ముహమ్మద్

(స) తన వద్ద మహిమలు ఉన్నాయని దావా చేయలేదు. అదీ విశేషం! అదీ అసలు మహిమాన్వితమయిన విషయం!!" ముహమ్మద్ (స) ప్రవక్త చేత మహిమలు కూడా జరిగాయి. అయితే ఆయన ఆ మహిమలను తన ఉద్యమ ప్రాపగాండ కొరకు ఉద్దేశించలేదు. పైగా వాటన్నింటినీ దైవం వైపునకు మరలించారు. దైవ ప్రమేయంతోనే అవి సంభవించాయని చెప్పారు. తనూ అందరిలాంటి ఒక మానవుడినేనని ఆయన స్పష్టం చేసేవారు. భూమ్యాకాశాలలో ఉన్న నిధులకు తాను యజమానిననిగానీ, తన వద్ద అగోచరాల జ్ఞానం ఉందని గానీ ఆయన చెప్పేవారు కాదు. అదీ ఎప్పుడు? మహిమలు సర్వసాధారణమని జనులు నమ్మే రోజుల్లో! సౌశీల్యవంతులయిన మానవులు చిటికెల్లో మహిమల్ని సృష్టించగలరని ప్రజలు భావించే కాలంలో ఇస్లాం ప్రవక్త తానూ అందరిలాంటి మామూలు మనిషేనని ప్రకటించారు. ఆనాడు అరబ్బు ద్వీపం లోపలా వెలుపలా కూడా ప్రజలు మానవాతీత శక్తులను గుడ్డిగా నమ్మి వాటికి దాస్యం చేసేవారు. కాగా, ప్రవక్త (స) గారు, తన సహచరుల దృష్టిని ప్రకృతిపై, ప్రకృతి శాసనాలపైకి మరలించి వాటిపై యోచన చేయమన్నారు – తద్వారా అనుచర వర్గం వారు దేవుని ఘనతను సరిగ్గా అర్థం చేసుకుంటారని! ఖుర్ఆన్‌లో సెలవీయబడింది : "భూమ్యాకాశాలు మరియు వాటి మధ్యనున్న వస్తువుల్ని మేము ఆషామాషీగా పుట్టించలేదు. వాటిని మేము సత్యబద్ధంగా పుట్టించాము. అయితే చాలామంది ఎరుగరు". (అద్దుఖాన్ : 38,39)

ప్రపంచం శాశ్వతమైనది కాదు. అలా అని ఇవి అర్థరహితం గానూ సృష్టించబడలేదు. ప్రపంచం సత్యబద్ధంగా సృష్టించబడింది. నమాజ్, రోజా (ఉపవాసం), హజ్ తదితరాల గురించి ఆదేశించే

వాక్యాలకన్నా ప్రకృతిని అధ్యయనం చేయమని కోరే వాక్యాల సంఖ్యే ఖుర్‌ఆన్‌లో అధికంగా ఉంది. ఈ కారణంగానే సైన్సు మరియు ఇతర విభాగాలలో పరిశోధనలు చేయాలన్న కుతూహలం మొదలయింది. అప్పటికి ఆ జిజ్ఞాస గ్రీకుల్లో నశించింది. ముస్లిం వృక్ష శాస్త్రవేత్త ఇబ్నే బైతార్ వృక్షశాస్త్రంపై ప్రపంచంలోని మొక్కలన్నింటినీ సమీకరించి పుస్తకం వ్రాశాడు. అదెంత గొప్ప రచనగా ప్రసిద్ధిచెందిందంటే దాన్ని గురించి మేయర్ (Mayer) వ్యాఖ్యానిస్తూ "అది శ్రమతో నిలబెట్టిన స్థూపం" అని తన Gesch der Botanika గ్రంథంలో అభిప్రాయపడ్డాడు. కాగా, అల్బెరూనీ నలభయ్యేళ్ళ యాత్ర చేసి ఖనిజాల నమూనాలను సేకరించాడు. ఆనాటి ముస్లిం ఖగోళశాస్త్ర పండితులు పన్నెండేళ్ళపాటు అధ్యయనం చేస్తే గాని తత్సంబంధితమయిన అనుశీలనకు అనుమతించేవారు కాదు. ఒక్క ప్రయోగమయినా చేయకుండానే అరిస్టాటిల్ భౌతిక శాస్త్రంపై కలం ఎత్తాడు. వైద్యశాస్త్రంపై అతనెంత నిర్లక్ష్యంగా వ్రాశాడంటే "మనిషి పల్లు, పశువు పల్లకన్నా ఎక్కువగా ఉంటాయి" అని చాటిచెప్పే ముందు దాన్నొకసారి ధృవీకరించుకోవాలన్న అవసరం కూడా లేదనుకున్నాడు. ప్రాచీన విజ్ఞానంలో అందరికన్నా గొప్ప పండితునిగా కొనియాడబడిన జాలినోస్, క్రింది దవడ రెండు ఎముకలతో కూడి ఉందని వ్రాశాడు. కొన్ని శతాబ్దాలపాటు సభ్య ప్రపంచం దాన్ని నమ్మింది. అబ్దుల్ లతీఫ్ మానవ శరీర నిర్మాణంపై అధ్యయనం చేసే దాకా నమ్ముతూనే ఉండింది. ఇలాంటి దృష్టాంతాలెన్నింటినో వివరించిన తరువాత రాబర్ట్ బ్రెఫాల్ట్ "ది మేకింగ్ ఆఫ్ హిస్టరీ" (The Making of History)లో ఏమని వ్రాశాడంటే, "మన సైన్సు అరబ్బులకు రుణపడి ఉంది. ఆ రుణం వారు వేసిన ఆశ్చర్యకరమయిన విప్లవాత్మకమయిన సైద్ధాంతిక పునాదులకు మాత్రమే పరిమితం కాదు. అంతకన్నా అది తన ఉనికి దృష్ట్యా అరబ్బు సంస్కృతికి

రుణపడి ఉంది. ఈ రచయితే ఇంకా ఇలా వ్రాశాడు : "గ్రీకులు వ్యవస్థలకు పునాది వేశారు. సిద్ధాంతాలు, దృక్పథాలను రూపొందించారు అయితే అన్వేషణ, ఆవిష్కరణల వంటి ఓపికతో కూడిన పద్ధతులు, సైన్సు యొక్క సూక్ష్మమయిన పద్ధతులు, సుదీర్ఘమయిన సవివరమయిన ప్రయోగాలు, అనుభవం కోసం ఉద్దేశించిన అధ్యయనం – ఇలాంటివన్నీ గ్రీకులకు అపరిచితమైనవే. ఏ వస్తువునయితే మనం ఐరోపాలో "సైన్సు" అని అంటున్నామో అది ప్రయోగాల ద్వారా, అధ్యయనం అనుశీలనల ద్వారా, బరువును కనుగొనే గణితశాస్త్ర పురోగతి కారణంగా ఉనికిలోకి వచ్చింది. మరి ఈ పద్ధతులేవీ గ్రీకులకు తెలీవు.... అరబ్బులే ఈ పద్ధతులకు ఐరోపాలో వెలుగునిచ్చారు."

ఇస్లాం ప్రవక్త (స)గారి శిక్షణల క్రియాత్మక తీరే సైన్సు స్ఫూర్తికి జన్మనిచ్చింది. ఆయన ప్రబోధనలు దైనందిన జీవితంలో మనిషి పడే శ్రమకు, ప్రాపంచిక వ్యవహారాలకు పవిత్రతను, గౌరవాన్ని వొసగాయి, తన దాస్యం చేసేందుకే అల్లాహ్ మనిషికి పుట్టించాడని ఖుర్ఆన్ చెబుతోంది. అయితే ఇక్కడ దాస్యం (ఇబాదత్) అనే పదం తనదైన ప్రత్యేక భావంలో ఉంది. ఇస్లాంలో దైవదాస్యం కేవలం నమాజ్‌కే పరిమితం కాదు. దైవప్రసన్నతను చూరగొనేందుకు, మానవ శ్రేయం కోసం చేసే ప్రతి పని దాస్యం లేదా ఆరాధనలో భాగమే. జీవిత వ్యవహారాలన్నీ ఇస్లాం దృష్టిలో పవిత్రమైనవే. అయితే అవన్నీ నిజాయితీ, అమానతుదారీ, న్యాయం, చిత్తశుద్ధితో కూడినవై ఉండాలి. "మత ప్రమేయమైనవి", "మత ప్రమేయం లేనివి" అన్న హద్దులను ఇస్లాం చెరిపివేసింది. ఒకవేళ మీరు పరిశుద్ధమయిన, ధర్మసమ్మతమయిన ఆహారం భుజించి దైవానికి కృతజ్ఞతలు తెలిపితే అది కూడా ఆరాధనేనని

ఖుర్‌ఆన్ అంటోంది. భార్య నోటికి ఒక ముద్ద అందించడం కూడా సత్కార్యమేనని, దాని పుణ్యఫలం అల్లాహ్ ప్రసాదిస్తాడని ఇస్లాం ప్రవక్త ప్రవచించారు. ప్రవక్త గారి వేరొక ప్రవచనం ఇలా ఉంది : "ఒకవేళ ఎవరయినా (భార్యతో) తమ మనోవాంఛలను ధర్మసమ్మతమయిన రీతిలో తీర్చుకుంటే దానికి కూడా అల్లాహ్ ప్రతిఫలం ఒసగుతాడు". ఇది విన్నంతనే ఒక సహాబి (ప్రవక్త ప్రియ సహచరుడు) "ఓ దైవప్రవక్తా! అలా చేసి మనిషి కేవలం తన మనోవాంఛను కదా తీర్చుకుంటున్నది" అని అడిగారు. "ఒకవేళ ఆ వ్యక్తి కోర్కె తీర్చుకోవడానికి తప్పుడు మార్గం అవలంబించి ఉంటే పాపం అయ్యేది కదా. మరది పాపం అయినప్పుడు ధర్మసమ్మతంగా కోర్కె తీర్చుకోవటం పుణ్యమే" అన్నారు ప్రవక్త మహనీయులు (స).

మతధర్మం అనేది కేవలం కొన్ని ప్రాపంచిక విషయాలతో మాత్రమే ముడిపడి ఉండరాదు. అది అన్ని విధాలా జీవితాన్ని సంస్కరించటానికి, దిద్ది తీర్చటానికి అంకితమవ్వాలి. ధర్మం (ఇస్లాం) యొక్క ఈ నూతన దృక్పథం నైతికపు విలువలకు జన్మనిచ్చింది. ఇస్లాం ప్రవక్త చేసిన ప్రబోధనలలో ఒక ముఖ్యాంశం దైనందిన జీవితంలో మానవత యొక్క విభిన్న వ్యవహారాలపై దాని ప్రభావం పడటం. ధర్మం అనేది ప్రజా జీవితాలపై సత్ప్రభావం వేయాలి. హక్కులు - బాధ్యతల భావన నిర్ధారితమవ్వాలి. పండితునికి - పామరునికి, విజ్ఞునికి - అవిజ్ఞునికి కూడా ఆ ధర్మం సన్నిహితమై వారిలో పరివర్తన తీసుకురాగలిగేదిగా ఉండాలి. అయితే సత్కర్మల తాకీదు విశ్వాసాల సంస్కరణను విస్మరించి చేయబడలేదన్న విషయాన్ని సరిగ్గా ఆకళింపు చేసుకోవాలి. కాగా, కొన్ని మేధావి వర్గాలు ఆచరణలను బొత్తిగా విస్మరించి విశ్వాసాల సంస్కరణ వైపునకు మాత్రమే ఆహ్వానిస్తారు. మరికొన్ని

వర్గాలవారు విశ్వాసాల జోలికి అస్సలు పోకుండా ఉత్త ఆచరణకే ప్రాధాన్యతనిస్తారు. కాని ఇస్లాం నిజమైన విశ్వాసాలపై, నిజమైన ఆచరణలపై నిలబడి ఉంది. ఫలితాలు ఎంత ముఖ్యమైనవో వనరులు కూడా అంతే ముఖ్యమైనవి. వనరులు ఎంత ముఖ్యమైనవో ఫలితాలు కూడా అంతే ముఖ్యమైనవి. ఆ రెంటి మధ్య అవినాభావ సంబంధం ఉంది. సజీవమయిన ఏకత్వం ఉంది. అవి రెండూ కలసిమెలసి మనుగడ సాగిస్తాయి. పరిఢవిల్లుతాయి. మీరు గనక ఆ రెండింటినీ విడదీస్తే అవి నిర్వీర్యమై అంతరిస్తాయి. ఇస్లాంలో విశ్వాసాలకు ఆచరణలతో ఉన్న సంబంధాన్ని తెగ నరకడానికి వీలులేదు. సరయిన జ్ఞానాన్ని సరయిన ఆచరణగా మార్చి సరయిన ఫలితాలు పొందడం జరుగుతుంది – "ఎవరయితే విశ్వసిస్తారో, సదాచరణ చేస్తారో వారే స్వర్గంలో ప్రవేశిస్తారు" – ఈ పదాలు ఖుర్‌ఆన్‌లో మాటిమాటికీ, కనీసం ఏభై సార్లన్నా వచ్చాయి. యోచన, చింతనల గురించి వెన్నుతట్టి ప్రోత్సహించటం జరిగింది. అయితే యోచన ఖుద్దుగా ఒక ఆశయం కాదు. కేవలం విశ్వాసం ఉంచి ఆచరణలను పట్టించుకొననివారు ఇస్లాం పరిధిలో ఉన్నా ఒకటే లేకపోయినా ఒక్కటే. ఇక విశ్వసించి కూడా ఆచరణ దగ్గరికొచ్చేసరికి తప్పటడుగువేసే వారి ధోరణి కూడా అర్థరహితమైనది. దైవశాసనం కేవలం ప్రమాణబద్ధమైనదే కాదు, అది క్రియాత్మక శాసనం కూడాను. దైవశాసనం మానవుని శాశ్వత పురోగతి వైపునకు మార్గదర్శకత్వం వహిస్తుంది. అందులో మానవుడు జ్ఞానం ఆర్జించి ఆచరణకు ఉపక్రమిస్తాడు. ఆచరణ ద్వారా మనశ్శాంతిని ఆస్వాదిస్తాడు.

సదాచరణను ప్రేరేపించే, హృదయాలు నెమ్మదించటానికి దోహదపడే సరయిన, సిసలయిన విశ్వాసం ఏది? ఆ మౌలిక విశ్వాసం

"తౌహీద్" (ఏకేశ్వరోపాసన) మాత్రమే. "అల్లాహ్ తప్ప మరో దేవుడు లేడు" అనే విశ్వాసం చుట్టూ ఇస్లాం బోధనలు, ఆచరణలు అన్నీ పరిభ్రమిస్తూ ఉంటాయి. దేవుడు అన్ని విధాలుగానూ – కేవలం తన ఉనికి మూలంగానే కాదు, తన గుణగణాల రీత్యా కూడా – అద్వితీయుడు. ఎవరితోనూ సరిపోలని అపురూపుడు.

థామస్ కార్లయిల్ ఇలా పేర్కొన్నాడు : ఇస్లాం బోధనానుసారం మన శక్తి అంతా దైవవిధేయతలోనే దాగి ఉంది. ఆయన ఏం చేసినా ఆయన మనకు మృత్యువునే పంపినా లేదా మృత్యువుకన్నా హీనమయిన దేదయినా పంపుతున్నా అది మనకు సమ్మతమేనని, మన పాలిట అది మంచేనని అంటూ మనకు మనం దైవానికి అప్పజెప్పేస్తాము. కార్లయిల్ ఇంకా ఇలా వ్రాశాడు : "గెటే ఏమంటాడంటే, ఒకవేళ ఇదే ఇస్లామయితే మనమంతా ఇస్లాంలో లేమా? అవును. నైతిక జీవితం కలిగి ఉన్న మనమంతా ఇస్లాంలోనే ఉన్నాము. ఇది అన్నిటికన్నా గొప్ప వివేచనం. ఇప్పటి వరకూ నింగి నేలపై ప్రస్ఫుటం చేసిన వాటిలోకెల్లా ఇది గొప్పది."

---

*గమనిక : ఈ వ్యాసం "ముహమ్మద్ ది ప్రాఫెట్ ఆఫ్ ఇస్లాం" అనే ఆంగ్ల పుస్తకంలోని కొన్ని భాగాల అనువాదం. ఈ పుస్తకాన్ని ప్రొఫెసర్ కె.ఎస్. రామకృష్ణారావు (హెడ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిలాసఫీ, గవర్నమెంట్ కాలేజ్ ఫర్ వుమెన్, మైసూరు)గారు రచించారు. ఢిల్లీలోని బోర్డ్ ఆఫ్ ఇస్లామిక్ పబ్లికేషన్స్ తరఫున మొదటిసారి 1979లో ఇది ప్రచురించబడింది.*

# MOHAMMAD

## On Top of the Hundred Bests

(Mohammad) was the only man in history who was supremely successful on both the religious and the secular levels. of humble origins, Mohammad founded and promulgated one of the world's greatest religious and became an immensely effective political leader. Today thirteen Centuries after his death, his influence is still powerful and pervasive. The Bedouine tribes men of Arabia had been no match for the larger armies of the kingdomes in the settled agricultural areas to the north.However, unified by Mohammad for the first time in history, and inspired by their fervent belief in the one true God, these small Arab armies now embarked upon one of the most astonishing series of conquests in human history. For a while, it must have seemed that the Muslims would overwhelm all of christian Europe. However, in 732, at the famous battle of tours, a Muslim army which had advanced into the centre of France, was at least defeated by the Franks. Nevertheless, in a scant century of fighting, these Bedouin tribesmen, inspired by the word of Prophet, had carved out an empire stretching from the borders of India to the Atlantic Ocean - the largest empire that the world had yet seen. Of many important sistorical events, one might say that they were inevitable and would have occurred even without the particular political leader who guided them. But this cannot be said of the Arab conquests. Nothing similar has occurred before Mohammad, and there is no reason to believe that the conquests would have been achieved without him. We see then, that The Arab conquests of the Seventh Century have continued to play an important role in human history, down to the present day. It is this unparalled combination of secular and religious influence which I intitles Mohammad to be considered the most influential single figure in human history.

*Dr. Michael H.Hart, The 100, New York 1978*

# అందరికన్నా గొప్పవారాయన

ప్రపంచంలో అత్యంత ప్రభావవంతులైన వ్యక్తుల జాబితాలో నేను ముహమ్మద్ (సఅసం)కు ప్రథమ స్థానం కల్పించడం పట్ల కొంతమంది ఆశ్చర్యచకితులై ఉండవచ్చు. మరికొంతమంది దీన్ని ఆక్షేపించనూవచ్చు. అయితే ముహమ్మద్ చరిత్రలో మతపరంగానూ, ప్రాపంచికంగానూ ఉన్నతోన్నత విజయాలను సాధించిన ఏకైక వ్యక్తి. ముహమ్మద్ (స) మామూలు స్థాయిలోనే ఉపక్రమించి గొప్ప మత ధర్మానికి పునాది వేశారు. దాన్ని వ్యాపింపజేశారు. ఆయన ఆకర్షణ గల రాజకీయ నాయకుడుగా రాణించారు. ఆయన పరమపదించిన పదమూడు వందల ఏళ్ళ తరువాత నేటికీ ఆయన ప్రభావం చెక్కుచెదరకుండా, సుదృఢంగా ఉంది.

పోతే, ఈ పుస్తకంలో చోటు కల్పించబడిన చారిత్రక వ్యక్తుల్లో చాలామంది అదృష్టవంతులు. ఎందుకంటే వారు సంస్కృతీ నాగరికత లకు కేంద్రస్థానాలుగా విరాజిల్లే చోట్ల పుట్టిపెరిగారు. ఎంతో సంస్కారవం తులనబడే జాతుల మధ్య వారుండేవారు. లేదా ఆయా జాతుల వారు రాజకీయంగా పరిణతి చెంది ఉన్నారు. కాని ముహమ్మద్ (సఅసం) గారు క్రీ॥శ॥ 570లో దక్షిణ అరేబియాలో ఉన్న మక్కాలో జన్మించారు. ఆ కాలంలో అది ప్రపంచంలోని వెనుకబడిన ప్రాంతాలలో ఒకటిగా ఉండేది. వాణిజ్యపరంగా గాని, విద్యా విషయకంగా గాని, కళల దృష్ట్యా గానీ ఆ ప్రాంతానికి ఎటువంటి ప్రాధాన్యతా ఉండేది కాదు. ఆరేళ్ళ వయస్సులో అనాథ అయిన ఆయన పోషణ ఒక మామూలు వాతావరణంలోనే జరిగింది. ఇస్లాం ఉల్లేఖనాల ప్రకారమయితే ఆయన

చదువుకోనేలేదు. పాతికేళ్ళ వయసు వచ్చిన తరువాతగాని ధనవంతు రాలయిన ఒక వితంతువును వివాహమాడే వరకూ – ఆయన ఆర్థిక పరిస్థితి మెరుగుపడలేదు. అప్పటికి ఆమె వయస్సు 45 సంవత్సరాలు. చెప్పవచ్చిందేమంటే 40 ఏళ్ళ వయస్సు వచ్చే వరకు కూడా ఆయనలో ఒక మహామనిషి కాబోయే సూచనలు ప్రస్ఫుటమవలేదు.

అరబ్బుల్లో అధిక సంఖ్యాకులు ఆనాటి వరకూ దైవగ్రంథానికి నోచుకోలేదు. వారు అసంఖ్యాకమయిన దేవీదేవతలను నమ్మేవారు. కాగా, మక్కాలో చాలా తక్కువ సంఖ్యలో యూదులు, క్రైస్తవులు ఉండేవారు. అన్నిటికన్నా ముందు ముహమ్మద్ (సఅసం) వీరి నుంచే సర్వేశ్వరుడైన ఏక దైవ భావనను గ్రహించారు. నలభయ్యో పడిలో పడగానే ఆయనలో ఆధ్యాత్మిక చింతన మరింత ఉత్తేజమయింది. తనతో ఒక నిజదైవం (అల్లాహ్) సంభాషిస్తున్నాడన్న విశ్వాసం కలిగింది. ముహమ్మద్ (సఅసం) గారికి, సత్యధర్మ ప్రబోధం కొరకు దేవుడు తనను ఎన్నుకున్నాడన్న విషయం కూడా ఆయనకు సుబోధకమయింది.

మూడేళ్ళ దాకా ముహమ్మద్ (సఅసం) తన సమీప బంధుమిత్రుల్లోనే ప్రచార కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 613లో ఉద్యమాన్ని ప్రజాబాహుళ్యంలోకి తీసుకుపోయారు. క్రమేణా ప్రజలు సత్యాన్ని గ్రహించి వీరు ప్రబోధించే ధర్మాన్ని స్వీకరించసాగారు. ముహమ్మద్ కొనసాగిస్తున్న ఉద్యమం వల్ల తమకు ప్రమాదం సంభవించనుందని మక్కా సర్దారులు తలపోయటం మొదలెట్టారు. తన ప్రాణానికే రక్షణలేని పరిస్థితులు ఏర్పడగా ముహమ్మద్ (స) తన ప్రభువు సంకేతం మేరకు – క్రీ॥శ॥ 622లో మక్కాకు సుమారు 200 మైళ్ళ దూరంలోనున్న మదీనాకు వలసపోయారు. అక్కడ ఆయనకు తగినంత రాజకీయ ప్రాబల్యం ఒనగూడింది.

ఈ ప్రస్థానం (హిజ్రత్) ప్రవక్త గారి జీవితంలో, ఆయన సందేశంలో ఓ ప్రధాన మలుపు. మక్కాలో ఉండగా ఆయన సహచరులు కొద్దిమంది మాత్రమే ఉండేవారు. అయితే మదీనాలో అనుయాయుల సంఖ్య దినదిన ప్రవర్ధమానమైంది. ప్రజా జీవితలపై ఆయన ఎంత శీఘ్రంగా ప్రభావం వేశారంటే అనతికాలంలోనే మదీనాకు మకుటంలేని మారాజు అయిపోయారు. ఆ తరువాత ముహమ్మద్ (సఅసం) అనుచరులు బహుగుణీకృతమవటంతో మక్కాలోని అవిశ్వాసులు కయ్యానికి కాలు దువ్వటం మొదలెట్టారు. మక్కా – మదీనాల మధ్య యుద్ధ పరంపర కూడా మొదలయింది. ఈ పోరాటం క్రీ॥శ॥ 630లో ముహమ్మద్ (స) విజేతగా మక్కాలో అడుగుపెట్టడంతో సమాప్తమయింది. ఆ తరువాత రెండున్నర సంవత్సరాలలో అరబ్బు తెగలు అత్యంత వేగంగా ఆయన అందజేసిన ధర్మంలో చేరిపోయారు. క్రీ॥శ॥ 632లో అత్యంత వేగంగా ఆయన తనువు చాలించే నాటికి యావత్తు దక్షిణ అరబ్బుకు రాజ్యాధికారి అయ్యారు.

అరేబియాలోని బదయూన్ తెగల వారిలో పూర్వం నుండీ భీకర పోరాటాలు జరిగేవి. సంఖ్యాపరంగా వారు కొద్దిమందే అయినప్పటికీ విభేదాలు, పోరాటాల మూలంగా నాశనమవుతుండేవారు. ఉత్తర అరేబియాలోని వ్యావసాయిక ప్రదేశాలలో వసించే రాజ్యాలతో, పెద్ద పెద్ద సైన్యాలతో వారికి సంబంధం ఉండేది కాదు. అయితే చరిత్రలో తొలిసారిగా ముహమ్మద్ (స) వాళ్ళను సంఘటితం చేశారు. ఏకేశ్వర నాదానికి ప్రభావితులై, ఒకే దేవునిపై అపారమయిన భక్తీ విశ్వాసాలతో స్ఫూర్తి చెందిన ఆ చిన్న అరబ్బు సైనిక సమూహం మానవ చరిత్రలోనే అద్భుత విజయాలు సాధించడానికి నడుం బిగించింది. అరేబియాకు ఈశాన్యాన ఉండే సాసానీలకు గొప్ప పారసీక సామ్రాజ్యం ఉండేది.

అలాగే బాజ్‌నతీని లేక తూర్పు రోమను రాజ్యం ఉండేది. దాని రాజధాని కానిస్టాంట్ నోపుల్. సంఖ్యాపరంగా చూస్తే అరబ్బులు తమ ప్రత్యర్థుల ముందు ఏ విధంగానూ సరితూగలేరు. అయితే యుద్ధ రంగంలో వారు అద్భుతాలు చేశారు. అతి శీఘ్రంగా మెసపుటోమియా, సిరియా, పాలస్తీనాలను పూర్తిగా జయించారు. 642లో ఈజిప్టును బాజ్‌నతీని రాజ్యం నుంచి వేరుపరచుకున్నారు. 637లో ఖాదిసియాలో జరిగిన యుద్ధంలోనూ, 642లో సహాదంద్‌లో జరిగిన సంగ్రామంలోనూ ఈరాన్ సేనలు చిత్తుగా ఓడించబడ్డాయి.

అయితే ఈ అసాధారణ విజయాలు ముహమ్మద్ (స) గారి ప్రత్యక్ష సహచరులు, ప్రారంభపు ఖలీఫాలయిన అబూబకర్ (రజి), ఉమర్ (రజి)ల సారథ్యంలో చేకూరాయి. ఆ సైనికుల ఉత్సాహం, ఉత్తేజాల గురించి మాటల్లో వర్ణించలేము. 711నాటికి అరబ్బు సేనలు ఉత్తర ఆఫ్రికా మొదలుకుని అట్లాంటిక్ సముద్రం వరకూ పూర్తిగా జయించారు. అక్కడి నుండి వారు ఉత్తరం వైపునకు తిరిగి జిబ్రాల్టర్ జలసంధిని దాటుకుంటూ వెళ్ళి స్పెయిన్‌లోని గాత్ ప్రభుత్వాన్ని ఓడించి, దాన్ని వశపరచుకున్నారు.

ఆ పరిస్థితి చూస్తుంటే ముస్లిములు యావత్తు క్రైస్తవ యూరప్‌నే ఆక్రమించేస్తారా అనిపించేది. కాని 738లో తోరస్ అనే ప్రముఖ యుద్ధంలో ఫ్రాన్స్ రాజధాని వరకూ చొచ్చుకుపోయిన ముస్లిం సైనిక సమూహం ఒకటి ఫ్రెంచ్ వారి చేతుల్లో ఓటమి పొందింది. ఏది ఏమయినా ప్రవక్త ప్రబోధనతో చైతన్యవంతులయిన ఆ బదయూన్ తెగలవారు ఒక శతాబ్దపు స్వల్ప వ్యవధిలోనే నేల నాలుగు చెరగులా విస్తరించి భారత సరిహద్దులు మొదలుకుని అట్లాంటిక్ సముద్ర తీరం వరకూ ఒక మహా సామ్రాజ్యాన్నే నిర్మించారు. వారు వెళ్ళిన చోటల్లా

వారి ధర్మం విస్తరించింది. పెద్ద సంఖ్యలో ప్రజలు నూతన ధర్మాన్ని స్వీకరించారు.

అయితే ఈ విజయాలు శాశ్వత విజయాలుగా నిలబడలేదు. ఈరానీయులు ప్రవక్త (స) ధర్మానికి కట్టుబడి ఉన్నప్పటికీ వారు తమ ప్రాంతాన్ని అరబ్బుల ఏలుబడి నుండి స్వతంత్రం చేసుకున్నారు. స్పెయిన్‌లో ఏడు వందల ఏండ్ల యుద్ధాల తరువాత ఎట్టకేలకు క్రైస్తవులు స్పెయిన్‌ను తిరిగి జయించుకున్నారు. కాగా, ప్రాచీన నాగరికతకు కేంద్రాలయిన మెసపుటోమియా, ఈజిప్టులు అరబ్బు రాజ్యంలోనే ఉండిపోయాయి. అలాగే ఉత్తర ఆఫ్రికాకు చెందిన తీరప్రాంతం కూడా అరేబియా రాజ్యంలో ఇమిడిపోయింది. నిస్సందేహంగా ఈ నూతన ధర్మం మధ్య యుగాల ముస్లింల సరిహద్దులను పెంచుకుంటూ పోయిందనాలి. నేడు దాన్ని (ఇస్లాం) అవలంబించేవారు ఆఫ్రికా, మధ్య ఆసియాలో విస్తృతంగా ఉన్నారు. పాకిస్తాన్, ఉత్తర భారతదేశం, ఇండోనేషియాలలో మరీ ఎక్కువ ఉన్నారు. ఇండోనేషియాలో అది ప్రజల మధ్య సమైక్యత, సామరస్యాలకు ఎంతగానో దోహదపడింది. కాని ఉపఖండంలో మాత్రం హిందూ - ముస్లింల మధ్య సంఘర్షణ ఐక్యపథంలో పెద్ద అవరోధంగా తయారయింది.

మొత్తమ్మీద మానవ చరిత్రపై ముహమ్మద్ (స) ప్రభావం ఎటువంటిదో ఊహించవచ్చు. అన్ని మతాల వలెనే ఇస్లాం తన అనుయాయుల జీవితాలను అసాధారణ రీతిలో తీర్చిదిద్దింది. ఈ కారణంగా పెద్ద పెద్ద మతాల మూల పురుషులు మా ఈ పుస్తకంలో చోటు చేసుకున్నారు. ప్రపంచంలో స్థూలంగా చూస్తే క్రైస్తవులు ముస్లింల కంటే దాదాపు రెట్టింపు సంఖ్యలో ఉన్నారు. మరి అటువంటప్పుడు ముహమ్మద్ (స)ను ఏసుక్రీస్తు కన్నా పైస్థానంలో పేర్కొనటంలోని

ఉద్దేశ్యమేమిటి అని కొందరు ఆశ్చర్యం చెందవచ్చు. రెండు ప్రధాన కారణాలవల్ల మేమీ నిర్ణయం చేయవలసివచ్చింది. 1) క్రైస్తవ మత వ్యాప్తి కోసం ఏసుక్రీస్తు (ఈసా – అలైహిస్సలాం) సలిపిన కృషికంటే, ఇస్లాం వ్యాప్తి కొరకు ముహమ్మద్ (స) చేసిన కృషి ఎన్నో రెట్లు ఎక్కువ. 2) క్రైస్తవ ధర్మంలో నైతిక సంబంధమయిన మూల సూత్రాలను హజ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు) ప్రబోధించినప్పటికీ దైవికమయిన విషయాలను – మౌలిక విశ్వాసాలను – విడమరచి చెప్పేవాడు నిజానికి సెంట్‌పాల్ మాత్రమే. సెంట్‌పాల్ క్రైస్తవుల ముఖ్య ప్రబోధకుడు. ఆధునిక యుగంలోనయితే అది ఒక ఉన్నతమయిన హోదాగా కూడా అలరారుతుంది.

కాని ఇస్లాంలో అలా కాదు. ఇక్కడ మౌలిక విశ్వాసాలను, నైతిక విషయాలను – రెండింటినీ ముహమ్మద్ (సఅసం) గారే అందజేశారు. అంతేకాదు, ఈ నూతన ధర్మం పరివ్యాప్తిలో ఆయన కీలకమయిన పాత్రను పోషించారు. ఇస్లామీయ ఆచరణలను నెలకొల్పారు. ఇకపోతే, ముస్లిముల పవిత్ర గ్రంథమయిన ఖుర్‌ఆన్‌ను ఆయన రచించారు. ఖుర్‌ఆన్‌లోని వాక్యాలన్నీ దైవప్రేరణతోనే తన నోట వెలువడతాయని ఆయన విశ్వాసం. ఇంకా, ఆయన జీవితంలో పలికిన దివ్య వచనాలెన్నో స్పష్టంగా వ్రాసుకోవటం జరిగింది. ఆయన (స) పరమపదించిన తరువాత వాటన్నిటినీ ప్రమాణబద్ధమయిన విధంగా క్రోడీకరించటం జరిగింది. అందుచేత ఖుర్‌ఆన్ చాలా వరకు ముహమ్మద్ గారి భావాలకు, వారి ప్రబోధనలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. అయితే మసీహ్ (ఏసుక్రీస్తు) ప్రబోధనలకు సంబంధించినంత వరకు ఇలాంటి సవివరమైన సంకలనాలు లేవు. క్రైస్తవుల దృష్టిలో బైబిల్ ఎంత ముఖ్యమైన గ్రంథమో

ముస్లిములకు ఖుర్ఆన్ అంతే ముఖ్యమైన గ్రంథం. ముహమ్మద్ (స) జీవిత ప్రభావం ముస్లింలపై చెరగని ముద్ర వేసిందంటే అది ఖుర్ఆన్ ద్వారానే. అదలా ఉంచితే, ఇస్లాంపై ముహమ్మద్ (స) ప్రవక్త యొక్క వ్యక్తిగత ప్రభావం క్రైస్తవంపై ఏసుక్రీస్తు సెంట్‌పాల్‌లు వేసిన ప్రభావం కంటే ఎక్కువేనన్నది నిర్వివాదాంశం. అయితే స్థూల దృష్టిలో చూసేవారికి మాత్రం మానవ చరిత్రపై ఆ ఇరువురు ప్రవక్తలు ఒకే విధమయిన ప్రభావం వేసినట్లు కనిపిస్తారు. ఇంకా చెప్పాలంటే ముహమ్మద్ (ఏసుక్రీస్తుకు భిన్నంగా) లోకనాయకుడు, మతనాయకుడు కూడాను. అరబ్బు విజయాల వెనుక గొప్ప ప్రేరణ శక్తిగా అన్ని కాలాల్లోనూ ఆయన అందరికన్నా ఆదర్శనీయమయిన వ్యక్తిగా అనబడతారు. అందులో ఎలాంటి అవాస్తవం లేదు.

సాధారణంగా అనేక చారిత్రక సంఘటనలను పరిశీలించేటప్పుడు రకరకాల సమీక్షలు, విమర్శలు ముందుకు వస్తాయి. అలా జరగటం అనివార్యమైందనో, లేక ఫలానా వ్యక్తి నాయకుడుగా లేకపోయినప్పటికీ దాని పరిణామంలో మాత్రం వ్యత్యాసం ఉండకపోయేదనో ఊహాగానాలు చేయటం పరిపాటి, ఉదాహరణకు, ఒకవేళ సైమన్ బోలివర్ లేకపోయినప్పటికీ దక్షిణ అమెరికా స్పెయిన్ నుండి విముక్తమయ్యే ఉండేది అని చెప్పుకోవటం జరిగింది. కాని ఇలాంటి వ్యాఖ్యే అరబ్బుల విజయాలపై చేయజాలము. ముహమ్మద్ (సఅసం)కు పూర్వం అరేబియాలో అలాంటి సూచనలేమీ ప్రస్ఫుటం కాలేదు. కనుక ఆయన (స) ఆవిర్భవించకపోయినప్పటికీ అరేబియాలో అలాగే జరిగి ఉండేదని భావించడంలో పస లేదు. ఈ విజయాలను పోలిన విజయాలు మానవ చరిత్రలో ఎక్కడయినా ఉన్నాయా అంటే

అవి కొంత వరకు 13వ శతాబ్దిలో మంగోలులు సాధించిన విజయాలే. ఆ విజయాలన్నీ మౌలికంగా చంగీజ్ ఖాన్ ప్రభావంతోనే వారికి లభించాయి. అయితే అరబ్బుల విజయాల మాదిరిగా మంగోలుల విజయాలు అట్టే కాలం నిలవలేదు. చంగీజ్ ఖాన్‌కు పూర్వం ఉన్న భూభాగమే ఇప్పుడు వారి వద్ద ఉంది.

అరబ్బుల విజయాలు దీనికి భిన్నమైనవి. ఇరాక్ నుండి మొరాకో వరకు అరబ్బుల వంశ పరంపర విస్తరించి ఉంది. వారు కేవలం ఇస్లామీయ విశ్వాసం మూలంగానే గాక అరబీ భాష మూలంగా కూడా ఏకమయ్యారు. పైగా వారి చరిత్ర, నాగరికత, సంస్కృతి ఒక్కటే. యావత్తు ముస్లిములు విశ్వసించే ఖుర్ఆన్ గ్రంథం అరబీ భాషలోనే ఉంది. బహుశా ఈ కారణంగా కూడా అరబీ భాష కాల ప్రవాహంలో కొట్టుకుపోయి ఎవరికీ మింగుడు పడని విధంగా తయారవకుండా – సురక్షితంగా ఉంది. 13 శతాబ్దాల సుదీర్ఘకాలంలో భావ స్వరూప స్వభావాలు మారిపోవటం కద్దు. కాని అరబీ విషయంలో మటుకు అలా జరగలేదు. అరేబియాలోని రాజ్యాలలో స్వల్ప విభేదాలు, విభజన ఉన్న సంగతి నిజమే. ఇది పరిగణనలోకి తీసుకోదగ్గ విషయమే. ఉదాహరణకు 1973–74లలో అరబ్బులు చమురును బహిష్కరించగా ఈరాన్ ఇండోనేషియా దేశాలు అరబ్బుల నిర్ణయాన్ని లక్ష్యపెట్టలేదు.

అయితే 7వ శతాబ్దిలో అరబ్బులు చేసిన అద్భుతాలు, వారు సాధించిన ఘన విజయాలు మానవ చరిత్రలో నిరంతరం ప్రముఖ పాత్ర వహించాయి. ఆ ప్రభావం ఇప్పటికీ ఉంది. ప్రాపంచిక మరియు మతపరమయిన ప్రభావాల ఈ అనుపమ సమ్మేళనమే నా దృష్టిలో ముహమ్మద్ (స) గౌరవాన్ని పెంచింది. ఈ కారణంగానే నేను ఆయన్ని (సఅసం) చరిత్రలో అందరికన్నా ఎక్కువ ప్రభావవంతమైన ఏకైక వ్యక్తిగా నిర్ధారించాను. (ఆంగ్లం నుండి అనువాదం)

ఈ వ్యాసం మైకెల్ హార్ట్ (జనవరి : 1932) రచించిన "ది హండ్రెడ్" (ది 100) నుండి సేకరించబడింది. రచయిత అమెరికా దేశస్థుడు. ఖగోళ శాస్త్రంలో పండితుడు. చరిత్రకారుడు కూడాను. ఈయన, ఉన్నత విద్యావంతురాలయిన ఈయన భార్య – ఇద్దరూ కలసి ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తుల గురించి అధ్యయనం చేశారు. ఆ అధ్యయనానికి అక్షరరూపం ఇస్తూ వారు 572 పేజీల ఆంగ్ల పుస్తకం వ్రాశారు. రచయిత దృష్టిలో చరిత్రపై గొప్ప ప్రభావం వేసిన వందమంది ప్రముఖుల స్థితిగతులు ఈ పుస్తకంలో పొందుపరచబడ్డాయి. మహాప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం)కు ఈ గ్రంథంలో మొదటి స్థానం ఇవ్వబడింది. ఎందుకంటే, గ్రంథ రచయిత దృష్టిలో ఆయన (స) చరిత్రలో అందరికన్నా గొప్పవారు. మహామనీషి, మానవ చరిత్రపై ఆయన వేసినంత ప్రభావాన్ని మరెవరూ వేయలేదు. ఈ పుస్తకంలో దైవప్రవక్త హజ్రత్ మసీహ్ (ఏసుక్రీస్తు)ని 3వ స్థానంలో, హజ్రత్ మూసా (అలైహిస్సలాం)ను 16వ స్థానంలో ఉంచటం జరిగింది. ఖలీఫా హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి)కి 51వ స్థానం ఇవ్వబడింది. ఈ గ్రంథంలో ఇస్లాం ప్రవక్త (సఅసం) గురించి వ్రాసిన వ్యాసాన్ని ఇక్కడ అనువదించి సమర్పించాము.

గ్రంథంలో మహాప్రవక్త ముహమ్మద్ (సఅసం)ను రచయిత ఎంతగానో ప్రశంసించాడు. అయితే ప్రవక్త గురించి రచయితకు గల పరిజ్ఞానం దృష్ట్యా అతని అధ్యయనం తీరు రీత్యా పరిశీలిస్తే చాలామంది ముస్లిమేతర రచయితల్లో (ఇస్లాం పట్ల) ఉంటే భావమే ఇతనిలోనూ ఉందనిపిస్తోంది. ఉదాహరణకు, ముహమ్మద్ (స) మొదట్లో యూదుల, క్రైస్తవలు నుంచే దేవుని ఏకత్వపు భావనను గ్రహించారని చెప్పటం. అలాగే, ఆయన (సఅసం) ఖుర్‌ఆన్‌ను రచించారని కూడా అతను

అభిప్రాయపడ్డాడు. ఈ విషయాలు కేవలం మన విశ్వాసాలకు మాత్రమే వ్యతిరేకం కావు, జ్ఞానపరంగా కూడా నిరాధారమైనవి. దీన్ని ఖండిస్తూ ఇప్పటికే ఎన్నో రచనలు వచ్చాయి. ఇలాంటి విషయాలు చరిత్రలో అవాస్తవికమైనవని, అభూత కల్పనలని తెలిసి కూడా పాశ్చాత్య మేధావులు మాటిమాటికీ అలాగే ఎందుకు వ్రాస్తారు? అసలు విషయమేమిటంటే, వాళ్ళు "జ్ఞానం" లేక విద్యావిషయకంగా తమ భూభాగంపై కాక వేరే స్థానం నుంచి వచ్చిన మూలమును ఒప్పుకోరు. మరో చోటి నుంచి "జ్ఞానం" గ్రహించటం అనే విషయం వారి బుద్ధికందదు. మనిషి మనసులో ఏదేని విషయం పట్ల అనుమానం రేకెత్తిందంటే లేక ఆ విషయమై అతని బుద్ధి గనక తికమక పడిందంటే ఇక అతనికి ఎన్ని ఆధారలతో నచ్చజెప్పినా అతనికి మింగుడు పడదు. అతని వాదనను ఎన్ని ఆధారాలతో ఖండించినప్పటికీ తాను చెప్పిందే తిరుగులేని సత్యం అని పలుకుతాడు. (అనువాదకుడు)

# MAULANA WAHIDUDDIN KHAN

## English Books Free Download

**CPS INTERNATIONAL**

**Presenting Islam Relevant to the Modern Age**

**WEBSITE: WWW.CPSGLOBAL.ORG**

**CONTACT US AT: INFO@GLOBAL.ORG**

## DISCOVER GOD

By Contemplating on His Creation

NAME OF BOOK

1. DISCOVERING GOD
2. REALIZATION OF GOD
3. ATTRIBUTES OF GOD
4. MAN AND GOD
5. REMEMBERANCE OF GOD
6. IN SEARCH OF GOD
7. GOD-ORIENTED LIFE
8. THE CONCEPT OF GOD
9. THE WAY TO FIND GOD

## RELIGION AND SCIENCE

Rational Interpretation of Religion

NAME OF BOOK

1. GOD ARISES
2. RELIGION AND SCIENCE
3. ISLAM: THE VOICE OF HUMAN NATURE
4. ISLAM AS IT IS
5. THE VISION OF ISLAM
6. DISCOVER ISLAM

## SEARCH FOR TRUTH

Creation Plan of God

NAME OF BOOK

1. THE PURPOSE OF CREATION
2. REFLECTIONS OF LIFE AND DEATH
3. THE FINAL JOURNEY
4. LIFE, DEATH AND BEYOND
5. SEARCH FOR TRUTH
6. MAN KNOW THYSELF
7. THE REALITY OF LIFE
8. THE PURPOSE OF LIFE
9. THE CREATION PLAN OF GOD
10. GOD AND LIFE HEREAFTER

## ISLAMIC SPIRITUALITY

Developing a Paradisiacal Personality

NAME OF BOOK

1. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
2. LEADING A SPIRITUAL LIFE
3. SPIRITUALITY IN ISLAM

## WISDOM OF LIFE

Living in Hope and Positivity

NAME OF BOOK

1. LIVING IN HOPE: OPPORTUNITIES AMIDST PROBLEMS
2. THE SECRET OF SUCCESS
3. THE MORAL VISION

## THE QURAN

God's Preserved Guidebook for Man

NAME OF BOOK

1. THE QURAN TRANSLATION (IN 30 LNG)
2. QURAN COMMENTARY
3. DISCOVERING THE QURAN
4. THE QURAN: AN ABIDING WONDER
5. THE QURAN FOR ALL HUMANITY
6. QURANIC WISDOM
7. QURAN POCKET GUIDE
8. THE GOOD LIFE
9. A TREASURY OF THE QURAN

## APPLICATION OF PROPHETIC MODEL

Guidance for All Mankind

NAME OF BOOK

1. 100 PRINCIPLES FOR PURPOSEFUL LIVING
2. MUHAMMAD: A PROPHET FOR ALL HUMANITY
3. THE PROPHET MUHAMMAD: A SIMPLE GUIDE TO HIS LIFE
4. AN ISLAMIC TREASURY OF VIRTUES
5. MUHAMMED: THE IDEAL CHARACTER
6. WORDS OFTHE PROPHET MUHAMMAD
7. THE PROPHET MUHAMMAD POCKET GUIDE

## REDISCOVER ISLAM

Differentiate between Islam and Muslims

NAME OF BOOK

1. ISLAM REDISCOVERED
2. WHAT IS ISLAM?
3. A SIMPLE INTRODUCTION TO ISLAM
4. INTRODUCING ISLAM
5. PRINCIPLES OF ISLAM
6. THE TEACHINGS OF ISLAM
7. ISLAM AND SULTAN
8. THE MAN ISLAM BUILDS
9. SPIRIT OF RAMADAN
10. RAMADAN: A MONTH OF PURIFICATION

## ISLAM AND THE MODERN AGE

Interpretation of Islam in Contemporary Style

NAME OF BOOK

1. THE ROLE OF ULAMA INTHE MODERN AGE
2. ISLAM: THE CREATOR OF THE MODERN AGE
3. THE SEEKER'S GUIDE
4. SIMPLE WISDOM
5. ISLAM AND THE MODERN MAN
6. ISLAM IN HISTORY
7. THE REVOLUTIONARY ROLE OF ISLAM
8. ISLAM STANDS THE TEST OF HISTORY
9. THE SHARIAH AND ITS APPLICATION

## TRUE FACE OF ISLAM

Religion of Peace

NAME OF BOOK

1. THE CONCEPT OF JIHAD IN ISLAM
2. THE POLITICAL INTERPRETATION OF ISLAM
3. THE TRUE JIHAD
4. ISLAM AND HUMAN WELFARE
5. TABLIGH MOVEMENT
6. ISLAM POCKET GUIDE
7. ISLAMIC FUNDAMENTALISM

## WOMEN IN ISLAM

Builders of Humanity

NAME OF BOOK

1. WOMAN BETWEEN ISLAM AND WESTERN SOCIETY
2. WOMAN IN ISLAMIC SHARIAH
3. THE SECRET OF A SUCCESSFUL FAMILY LIFE
4. POLYGAMY AND ISLAM
5. CONCERNING DIVORCE
6. HIJAB IN ISLAM

## PEACE IN ISLAM

Peace for the Sake of Peace

NAME OF BOOK

1. THE IDEOLOGY OF PEACE
2. ISLAM AND PEACE
3. ISLAM AND WORLD PEACE
4. THE DAWN OVER KASHMIR
5. PEACE IN KASHMIR
6. HOW TO ESTABLISH PEACE IN THE HOLY LAND
7. THE AGE OF PEACE
8. NON-VIOLENCE AND ISLAM
9. MANIFESTO OF PEACE

## INTERFAITH DIALOGUE

For Mutual Learning and Peace-Building

NAME OF BOOK

1. NON-VIOLENCE AND PEACE-BUILDING IN ISLAM
2. MANIFESTO OF PEACE
3. UNIFORM CIVIL CODE

## THE ALARM OF DOOMSDAY

The Beginning of the End of Human History

NAME OF BOOK

1. INTERPRETATION OF HUMAN HISTORY
2. PARADISE: THE FINAL PHASE OF THE HUMAN CIVILIZATION
3. GLOBAL WARMING: THE DIVINE WARNING OF DOOMSDAY

## CALL TO GOD

Conveying the Divine Message to All

NAME OF BOOK

1. THE CALL OF THE QURAN
2. RE-PLANNING OF THE ISLAMIC MISSION IN MODERN TIMES
3. THE PROPHETIC ROLE OF NOAH
4. DAWAH MADE SIMPLE
5. DAWAH: THE MISSION OF THE MUSLIM UMMAH
6. CALLING PEOPLE TO GOD
7. ISLAMIC ACTIVISM
8. THE GARDEN OF PARADISE
9. THE ROAD TO PARADISE

## ISLAM

God-Centered Religion

NAME OF BOOK

1. DOES GOD EXIST?
2. THE DISCOVERY OF GOD
3. MAN DOES NOT STAND ALONE
4. MAN AND GOD
5. DOES THE WORLD OF THE HEREAFTER EXIST?
6. THE DESTINATION OF MAN
7. THE IDEOLOGY OF LIFE
8. THE CREATION PLAN OF GOD


## ISLAM

God-Centered Religion

NAME OF BOOK


1. GOD-ORIENTED LIFE
2. THE IDEOLOGY OF PEACE
3. THE ROOT CAUSE OF TERRORISM AND ITS SOLUTION
4. PEACE IN ISLAM
5. PEACE IN THE QURAN
6. THE IDEOLOGY OF SPIRITUALITY
7. TAZKIYAH: PURIFICATION OF THE SOUL
8. KASHMIR: AN INTRODUCTION TO PARADISE


## ISLAM

God-Centered Religion

NAME OF BOOK


1. GLOBAL WARMING OR DIVINE WARNING
2. THE CRISIS OF MUSLIMS
3. ABOUT THE QURAN
4. ABOUT THE HADITH
5. THE SPIRIT OF SALAT
6. RAMADAN: THE MONTH OF FASTING
7. ZAKAT: THE PRESCRIBED CHARITY
8. HAJJ: THE PILGRIMAGE TO MAKKAH

## LIST OF ENGLISH LEAFLETS

1. About the Hadith
2. About the Quran
3. Does God Exist?
4. Does the World of the Hereafter Exist?
5. Global Warming or Divine Warning
6. God-Oriented Life
7. Hajj: The Pilgrimage to Makkah
8. Kashmir: An Introduction to Paradise
9. Man and God
10. Man Does Not Stand Alone
11. Peace in Islam
12. Peace in the Quran
13. Ramadan: The Month of Fasting
14. Tazkiyah: Purification of the Soul
15. The Creation Plan of God
16. The Crisis of Muslims
17. The Destination of Man
18. The Discovery of God
19. The Ideology of Life
20. The Ideology of Peace
21. The Ideology of Spirituality
22. The Root Cause of Terrorism and Its Solution
23. The Spirit of Salat
24. Zakat: The Prescribed Charity

spiritofislam.co.in cpsglobal.org goodwordbooks.com

**Goodword Quran App**



Download the free app and access the complete text and audio of the Quran in numerous languages.

Inspire yourself with daily quotes, articles, videos and audios anywhere.

Share Quran passages on social media, as texts, or via email

App Store  Google Play



To inspire yourself with spiritual content, please visit:

mwk.is
mariakhan.in
goodword.net
cpsglobal.org
quranonline.org


Goodword Books
I, Nizamuddin West Market, New Delhi - 110 013
Tel. +9111-41827083
Mob. +91-8588822672
email : info@goodwordbooks.com
www.goodwordbooks.com
www.mwkhan.com


**Contact : 9394003049, 9573522690**


This pamphlet is copyright free. Goodword gives permision to translate or publish this pamphlet into any language.

# ఇస్లాం ప్రవక్త

(సల్లల్లాహు అలైహి వ సల్లం)

మత ప్రాతిపదికగా గాని, ప్రాపంచికంగా గాని చరిత్రలో ఆఖరి వరకూ విజేతగా నిలిచిన ఏకైక వ్యక్తి ఆయన. థామస్ కార్లయిల్ (ఆంగ్లేయుడు) ఇస్లాం ప్రవక్తను ప్రవక్తల నాయకునిగా ఖరారు చేశాడు. మైకేల్ హార్ట్ (అమెరికన్) అయితే ఆయన్ని యావత్తు ప్రపంచ చరిత్రలోనే మహా మనీషిగా పేర్కొన్నాడు. ఇస్లాం ప్రవక్త ఘనతెంత స్పష్టమయిందంటే అది కేవలం ఆయన అనుయాయుల "విశ్వాస" స్థాయికి మాత్రమే పరిమితం కాదు – అదొక చారిత్రక సంఘటన. చరిత్రను ఎరిగిన ప్రతి మనిషీ దీన్నొక యదార్థ సంఘటనగా ఒప్పుకుని తీర్తాడు.



GOODWORD
info@goodwordbooks.com
www.foodwordbooks.com